1

నవతెలంగాణ

మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

మంగళవారం 2 మే 2023



జోగిపేటలో మేడే ఉత్సవాలు ప్రారంభం

నవతెలంగాణ జోగిపేట

మే డే దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం సాయంత్రం స్థానిక బిఎస్ఎన్ఎల్ కార్యాలయం పక్కన సీఐటీయూ ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలను ప్రారంభించారు. సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.సాయిలు అమరవీరుల స్థూపానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడే ఉత్సవాలను కార్మికులు దిగ్విజయంగా పూర్తి చేయాలని ఆయన సూచించారు. ప్రతిరోజు సాయంత్రం విద్యార్థుల చేత సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు అందోల్ డివిజన్ కార్యదర్శి డి. విద్యాసాగర్, సిఐటియు నాయకులు మహేష్, సురేష్, మల్లన్న,షేకమ్మా శిరీష, మల్లేశం, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



జూనియర్ ఔట్సోర్సింగ్ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలి

నవ తెలంగాణ-సిద్దిపేట అర్బన్

పంచాయతీ కార్యదర్శుల న్యాయమైన డిమాండ్ల నెరవేరుస్తూ ఔట్సోర్సింగ్ కార్యదర్శులను రెగ్యులరైజేషన్ చేయాలని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు అన్నారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శుల దీక్ష నాలుగో రోజుకు చేరుకున్న సందర్భంగా సోమవారం కలెక్టరేట్ వద్ద దీక్షను ఏర్పాటు చేశారు. ఈ దీక్షకు జిల్లా వ్యాప్తంగా 350 మంది జూనియర్ పంచాయతీ కార్యదర్శులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. పంచాయతీ కార్యదర్శుల దీక్షకు సంఘీభావం తెలుపుతూ రఘునందన్ రావు మాట్లాడారు. కార్యక్రమంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా అధ్యక్షులు నాగరాజు బీజేపీ జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి జిల్లాలోని ఆయా మండలాల జూనియర్ పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.













ఎర్రజెండా రెపరెపలు

ఎర్ర జెండాలు రెపరెపలాడాయి. గుండెల నిండా మేడే స్ఫూర్తిని నింపుకున్న శ్రమజీవులు ఎర్ర జెండాలనెగరేశారు. సికాగో పోరాట తెగువను, నేలకొరిగిన అమరుల త్యాగాలను స్మరించారు. పిడికిలెత్తి నినదించారు. 'శ్రమైక్య జీవన సౌందర్యానికి సమానమన్నది లేనేలేదోయి' అంటూ పదం పాడుతూ కదం తొక్కుతూ శ్రామికులమంతా ఒక్కటేనంటూ చాటారు. ఊరూ వాడన మేడే ఉత్సవాలు నిర్వహించారు. పోరాడితే పోయేదేమీలేదు బానిస సంకెళ్లు తప్ప అంటూ అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడే స్ఫూర్తితో సంఘటిత పోరాటాలకు పునరంకితమవుతామంటూ ప్రతిజ్ఞ పూనారు. ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా మేడే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

- ఊరూవాడన మేడే ఉత్సవాలు
- జెండావిష్కరణలు, ర్యాలీలు, సభలు, సాంస్కృతిక కార్యక్రమాలు
- శ్రమజీవుల గుండె నిండా మేడే స్ఫూర్తి
- సికాగో పోరును స్మరించుకున్న శ్రామికులు
- ప్రత్యామ్నాయ సంస్కృతి వ్యాప్తికి మేడే శిబిరాలు
- ఉమ్మడి మెదక్ జిల్లా అంతటా మేడే సంబురాలు



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడేను కార్మికులు, కర్షకులు, శ్రామికులు సోమవారం ఘనంగా నిర్వహించారు. సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట జిల్లాల్లో ఎర్రజెండాలెగిరాయి. వామపక్ష పార్టీలు, ట్రేడ్‌యూనియన్లు మేడేను ఘనంగా జరిపారు. సీపీఐఎం, సీఐటీయూ ఆధ్వర్యంలో వేలాది మంది కార్మికులు, శ్రామికులు మేడే ఉత్సవాల్లో పాల్గొన్నారు. సంగారెడ్డి జిల్లాలో పారిశ్రామిక వాడలన్నీ ఎరుపెక్కిపోయాయి. సంగారెడ్డి, కొండాపూర్, సదాశివపేట, జహీరాబాద్, పటాన్‌చెరు, బొల్లారం, పుల్కల్, హత్నూర, చౌటకూరు, గుమ్మడిదల, జిన్నారం, కంది, నారాయణఖేడ్ ప్రాంతాల్లోని వందలాది పరిశ్రమల్లో సీఐటీయూ ఆధ్వర్యంలో మేడే సందర్భంగా జెండాలు ఎగరవేశారు. కార్మికులంతా మేడే కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. సీబీఎల్, కాజ్‌భర్గ్, తోషిభా, పెప్సీ, క్రాన్, శాండ్విక్, రాజేబ్రేక్‌లిన్నింగ్, కిర్బీ, సెనెర్జ్, రాక్‌వుల్, కార్ల్స్‌బెర్గ్, ఎంఎస్ క్రాన్, యూబీ, ఎబీ ఇన్‌బేవ్, మహింద్రా మహింద్రా, ఎంఆర్ఎఫ్‌తో పాటు ఇతర అనేక కంపెనీల్లో సీఐటీయూ ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు జరిపారు. జిల్లా వ్యాప్తంగా మున్సిపల్, గ్రామ పంచాయతీ కార్మికులు, ట్రాన్స్‌పోర్ట్ యూనియన్స్, ఆర్టీసీ కార్మికులు, ఆస్పిటల్ ఎంప్లాయిస్ యూనియన్లు, హమాలీ, భవన నిర్మాణ కార్మిక సంఘాలతోపాటు సంగారెడ్డి సీఐటీయూ కార్యాలయంలో జెండావిష్కరణలు జరిగాయి. సంగారెడ్డిలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పీఎస్ఆర్ గార్డెన్‌లో నిర్వహించిన మేడే సభలో సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు, జిల్లా అధ్యక్షులు బి. మల్లేశం, జిల్లా ఉపాధ్యక్షులు బాగారెడ్డి, సహాయ కార్యదర్శి ఎం.యాదగిరి ఇతర నాయకులు పాల్గొన్నారు. జోగిపేటలో నిర్వహించిన మేడే కార్యక్రమాల్లో సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు, సహాయ కార్యదర్శి విద్యాసాగర్, బొల్లారం ప్రాంతంలో జరిగిన జెండావిష్కరణలు, ర్యాలీ, సభల్లో జిల్లా ఉపాధ్యక్షులు కె.రాజయ్య, పటాన్‌చెరు ప్రాంతంలో జరిగిన కార్యక్రమాల్లో సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జె.మల్లికార్జున్, జిల్లా కోశాధికారి నర్సింహారెడ్డి, ఉపాధ్యక్షలు పాండురంగారెడ్డి, నాగేశ్వర్‌రావు, సదాశివపేటలో జిల్లా నాయకులు ప్రవీణ్, జహీరాబాద్‌లో మహిపాల్, కొండాపూర్‌లో బాబురావు, ఇతర నాయకులు పాల్గొన్నారు. సీపీఐఎం ఆధ్వర్యంలో కేవల్ కిషన్ భవన్‌లో జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు జెండా ఎగురవేశారు. న్యూ బస్టాండ్ సెంటర్‌లో కూడా పార్టీ జెండాను ఆయన ఎగరవేసి మాట్లాడారు. నారాయణఖేడ్ ప్రాంతంలో జరిగిన మేడే కార్యక్రమాల్లో సీపీఐఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అతిమేల మాణిక్, జహీరాబాద్‌లో రామచంద్రం, కంది మండలంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు నర్సింహులు, హత్నూర మండలం దౌల్తాబాద్‌లో జిల్లా కమిటీ సభ్యులు యాదవరెడ్డి పాల్గొన్నారు.

మెదక్, సిద్దిపేటలో మేడే

మేడే ఉత్సవాలను మెదక్, సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా నిర్వహించారు. సీపీఐఎం జిల్లా కార్యాలయాల్లో పార్టీ జెండాలను మెదక్ జిల్లా కార్యదర్శి ఎ.మల్లేశం, సిద్దిపేటలో జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి ఎగరవేశారు. రామాయంపేట, నర్సాపూర్, కౌడిపల్లి, టేక్మాల్, పాపన్నపేటతో పాటు ఇతర మండలాల్లోని పలు కేంద్రాల్లో సీపీఐఎం జెండాలను ఎగరవేశారు. సీఐటీయూ ఆధ్వర్యంలో మున్సిపల్, గ్రామ పంచాయతీ కార్మిక సంఘాలు మేడే సందర్భంగా యూనియన్ జెండాలు ఎగరవేశారు. మెదక్ జిల్లా సీఐటీయూ జిల్లా కార్యదర్శి బసవరాజ్, జిల్లా అధ్యక్షులు మహేందర్‌రెడ్డి, కోశాధికారి నర్సిమ్మ, బాలమణి, కడారి నాగరాజు, మల్లేశం ఇతర నాయకులు మేడే కార్యక్రమాల్లో పాల్గొన్నారు. సిద్దిపేట జిల్లాలో సీపీఐఎం ఆధ్వర్యంలో సిద్దిపేట పట్టణంలోని పలు ప్రాంతాలు, చేర్యాల, గజ్వేల్, కొమురవెల్లి వంటి ప్రాంతాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో శశిధర్ ఇతర నాయకులు పాల్గొన్నారు. చారు. సీఐటీయూ ఆధ్వర్యంలో సిద్దిపేట, గజ్వేల్, దుబ్బాక, చేర్యాల, హుస్నాబాద్ ఇతర కేంద్రాల్లో బీడీ, మున్సిపల్, గ్రామ పంచాయతీ, హమాలీ, ట్రాన్స్‌పోర్ట్, ఆస్పిటల్ ఇతర యూనియన్ల ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు నిర్వహించగా సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి గోపాలస్వామి, జిల్లా అధ్యక్షులు ఎల్లయ్య కోశాధికారి బాస్కర్, సహాయ కార్యదర్శి చొప్పరి రవి పాల్గొన్నారు.

పోరాటాల ద్వారానే హక్కులను కాపాడుకుందాం

ఉద్యమాలు చేసి సాధించుకున్న హక్కులను పోరాటాల ద్వారానే కాపాడుకుందాం సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు పిలుపునిచ్చారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా సోమవారం సంగారెడ్డి జిల్లాలో సీఐటీయూ ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. సంగారెడ్డిలోని పీఎస్ఆర్ గార్డెన్లో బాగారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన మేడే సభకు చుక్క రాములు ముఖ్య అతిథిగా హాజరైన మాట్లాడుతూ కార్మిక వర్గం కులమతాలకతీతంగా సంఘటితం కావాలన్నారు. పాలకవర్గాలు, పెట్టుబడిదారులు తమ ప్రయోజనాల కోసం కార్మిక వర్గాన్ని కులం, మతం, ప్రాంతం పేరుట చీల్చేందుకు కుట్రలు చేస్తున్నాయని పేర్కొన్నారు. ఒకనాడు అమెరికాలో రోజుకు 18 గంటల పాటు నిరంకుశంగా పని చేయించే విధానానికి వ్యతిరేకంగా చికాగో నగరంలో లక్షలాదిమంది కార్మికులు సంఘటితంగా ఉద్యమించిన ఫలితంగానే 8 గంటల పని విధానం అమల్లోకి వచ్చిందన్నారు. అనేక హక్కులు, చట్టాలు సాధించుబోబడ్డాయన్నారు. కార్మికులు తమ రక్తం చిందించి పోరాడి సాధించిన హక్కులు, చట్టాలను పాలక వర్గాలు కాలరాస్తున్నందున వాటిని కాపాడుకునేందుకు తిరిగి మనం మేడే స్ఫూర్తితో సంఘటిత పోరాటాలు సాగించాల్సిన అవసరముందన్నారు. నూతన సరళీకృత ఆర్థిక విధానాల్లో భాగంగా మోడీ ప్రభుత్వం కూడా ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ విధానాలను వేగవంతంగా అమలు చేస్తుందన్నారు. అందులో భాగంగానే 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లను తెచ్చారన్నారు. వాటికి వ్యతిరకంగా దేశ వ్యాప్తంగా కార్మిక వర్గం సంఘటితంగా సమ్మె పోరాటాలు చేసి వత్తిడి పెంచిన ఫలితంగానే మోడీ లేబర్ కోడ్‌లను అమలు చేయడం లేదన్నారు. పరోక్షంగా రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా 12 గంటల పని విధానాన్ని అమలు చేయాలని కేంద్రం చూస్తుందన్నారు. కర్ణాటక, తమిళనాడు ప్రభుత్వాలు ఆ మేరకు తీర్మానం చేయడం బాధాకరమన్నారు. పని గంటల పెంచడమంటే కార్మికుల్ని శ్రమ దోపిడికి గురి చేయడమే అన్నారు. మేడేను పండగ మాదిరి కాకుండా పోరాటాలు, త్యాగాలు, తెగువను స్మరిస్తూ ప్రత్యామ్నాయ సంస్కృతిని పెంపొందించేలా మేడే వారోత్సవాలను జరుపుతున్నామన్నారు. కార్మిక వర్గంలో ఐక్యత పెంపొందించడమే కాకుండా స్త్రీ, పురుష సమానత్వం సాధించడం, లౌకిక విధానం కాపాడడం, శ్రమ సంస్కృతిని ముందుకు తీసుకుపోవడం కోసం సీఐటీయూ మేడే వారోత్సవాలను నిర్వహిస్తుందన్నారు. మేడే శిబిరాలు పెట్టి ఆట-పాట సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా చైతన్య పర్చేలా మేడే ఉత్సవాలను జరుపుకోవాలని కోరారు. సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి బి మల్లేశం మాట్లాడుతూ లేబర్ కోడ్‌ల ప్రమాదం 12 గంటల పని విధానం రూపంలో అమలు కాబోతుందన్నారు. మేడే రోజు జాతీయ కార్మిక సెలవు దినంగా పాటిస్తున్నప్పటికీ సంగారెడ్డిలో పెప్సీ లాంటి కంపెనీలలో మేడే రోజున కూడా కార్మికులతో పని చేయించడం అత్యంత దారుణం అన్నారు. ఈ సభలో సీఐటీయూ సహాయ కార్యదర్శి ఎం యాదగిరి, నాయకులు శ్రావణ్, దయానంద్, బాలరాజు, నాగరాజు, వరలక్ష్మి, రమేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.


మర్కుక్


గజ్వేల్


సంగారెడ్డి


ఐడీఏ బొల్లారం


ఐడీఏ బొల్లారం


మునిపల్లి


పటాన్‌చెరు


సిద్దిపేట అర్బన్


సిద్దిపేట అర్బన్


రాయపోల్


చేర్యాల


కొమురవెల్లి


నారాయణఖేడ్


కోహీర్


కోహీర్


దౌల్తాబాద్


హవేలిఘనపూర్


మద్దూరు


సిద్దిపేట


దుబ్బాక రూరల్



పటాన్‌చెరు


గజ్వేల్


మనోహరాబాద్


కొమురవెల్లి


కొమురవెల్లి



ఘనంగా భూపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-రామచంద్రాపురం

మాజీ శాసనమండలి ప్రొటెం చైర్మన్ వేన్నవరం భూపాల్‌రెడ్డి జన్మదిన వేడుకలను సోమవారం రామచంద్రాపురం, భారతినగర్ డివిజన్లో ఘనంగా నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్పొరేటర్లు సింధు ఆదర్శ్ రెడ్డి, పుష్ప నగేష్ ఆధ్వర్యంలో భూపాల్ రెడ్డి కేక్ కట్ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డితో కలిసి వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా భూపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం తన పుట్టినరోజు వేడుకలను నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించడం సంతోషంగా ఉందని అన్నారు. అందరి ఆదరాభిమానాలు ఎల్లప్పుడూ తనకు ఉండాలని అందరికీ మంచి జరగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పరమేష్ యాదవ్, కుమార్ గౌడ్, మోహన్ రెడ్డి, మాజీ సర్పంచ్ రాజేశ్వర్ రెడ్డి, జగన్నాథ్ రెడ్డి, నగేష్, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

జేఈఈ మెయిన్స్ 2023 ఫలితాల్లో ఎస్ వి కాలేజ్ విద్యార్థుల ప్రభంజనం

నవతెలంగాణ-సంగారెడ్డి



జేఈఈ మెయిన్స్ 2023 ఫలితాల్లో ఎస్ వి కాలేజ్ విద్యార్థుల ప్రభంజనం సృష్టించిందని కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యారంగంలో అన్ని రకాల పోటీ పరీక్షల ఫలితాలలో సంచలనం సృష్టిస్తూ, సంగారెడ్డి జిల్లాలోనే అగ్రగామిగా ఎస్ వి జూనియర్ కళాశాల కొనసాగుతుందని అన్నారు. కాలేజ్ విద్యార్థులు, ఇటీవల ప్రకటించిన జాయింట్ ఇంజనీరింగ్ ఎంట్రెన్స్ జేఈఈ ఫలితాలలో ఉత్తమ ఫలితాలు సాధించి, అడ్వాన్స్ జేఈఈకు అర్హత సాదించిన విద్యార్థులకు, వారి తలిదండ్రులకు శ్రేయోభిలాషులకు కళాశాల తరఫున అభినందించారు.

మేడే స్ఫూర్తితో పోరాడుదాం

- పాలకుల కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలపై ఐక్య ఉద్యమాలు
- సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు

నవతెలంగాణ-పటాన్‌చెరు

పాలకుల కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలపై మేడే స్ఫూర్తితో ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు పిలుపునిచ్చారు. ప్రపంచ కార్మిక దినోత్సవం మేడేను సోమవారం పటాన్‌చెరు పారిశ్రామిక ప్రాంతంలోని శాండ్విక్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శాండ్విక్ యూనియన్ అధ్యక్షులు చుక్క రాములు అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. మేడే అమరవీరుల చిత్రపటానికి పూలమాలాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 8 గంటల పని విధానం కోసం కార్మికవర్గ హక్కులు సాధించడానికి తమ ప్రాణాలు అర్పించిన చికాగో అమరవీరులకు శాండ్విక్ ఎంప్లాయిస్ యూనియన్ ఘన నివాళులర్పిస్తూ వారి ఆశయాలు సాధించడానికి ప్రతి కార్మిక సోదర, సోదరీమణులు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. అనేకమంది ప్రాణ త్యాగాలతో పోరాడి సాధించుకున్న హక్కులు, చట్టాలు నేటి పాలకులు పెట్టుబడిదారులకు అనుకూలంగా మార్చి వేస్తున్నారని ఆరోపించారు. ఐక్యపోరాటాలతో వీటిని తిప్పికొట్టాలని కార్మికవర్గానికి ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో శాండ్విక్ యూనియన్ నాయకులు పి. పాండురంగా రెడ్డి, ఎమ్. మనోహర్, ఎ.వీరారావు, హెచ్. వెంకట్రావు, వి. సదాశివ రెడ్డి, ఎస్. త్రిలోచన్ కుమార్, కమిటీ సభ్యులు కార్మికులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-సంగారెడ్డి

మేడే స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలని సీపీఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు పిలుపునిచ్చారు. సంగారెడ్డిలోని కేవల్ కిషన్ భవనంలో, న్యూ బస్టాండ్ వద్ద కార్మికులు, కార్యకర్తల సమక్షంలో సోమవారం ఆయన అరుణపతాకాన్ని ఎగరేశారు. ఈ సందర్భంగా గొల్లపల్లి జయరాజు మాట్లాడుతూ త్యాగాల కొలిమిలో నుంచి పుట్టిందే ఎర్రజెండా అన్నారు. నేడు పెరిగిన ధరలతో పోల్చి చూస్తే ఒక కార్మికుడు కుటుంబం బతకాలంటే రూ.26 వేల కనీస వేతనం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో నాయకులు సాయిలు, యాదవరెడ్డి, ఎం.యాదగిరి, మహేష్, హన్మంతు, బాలరాజు, కృష్ణ, సాయిలు, మహేందర్ పాల్గొన్నారు.

నవతెలంగాణ-జోగిపేట

మే డే స్ఫూర్తితో కార్మికులు పోరాటాలకు సిద్ధం కావాలని సీఐటీయూ జిల్లా



ప్రధాన కార్యదర్శి జి.సాయిలు పిలుపునిచ్చారు. సోమవారం మేడే సందర్భంగా జోగిపేటలో సీఐటీయూ ఆధ్వర్యంలో ఆయా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జెండాలను ఆవిష్కరించారు. స్థానిక మార్కెట్ యార్డ్ నుంచి కార్మికులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఆర్యవైశ్య కల్యాణ మండపం వరకు ర్యాలీ కొనసాగింది. కార్యక్రమంలో సీఐటీయూ డివిజన్ కార్యదర్శి డి. విద్యాసాగర్, సీఐటీయూ నాయకులు మహేష్, మంగ, సురేష్, రాములు, పుండరీకం, భీమ్ రాజ్, నాగరాజ్, మల్లేశం, మల్లన్న, శివకుమార్, అరుణ, శేకమ్మ, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-జహీరాబాద్

మేడే స్ఫూర్తితో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాడాలని సీపీఎం ఏరియా కార్యదర్శి రాంచందర్ పిలుపునిచ్చారు. సోమవారం మేడే సందర్భంగా సీఐటీయూ ఆధ్వర్యంలో జరిగిన ర్యాలీ, సభలో ఆయన





మాట్లాడారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు ఎస్.మహిపాల్, రాజిరెడ్డి, వంశీ, కామయ్య, యల్లప్ప, ఎలిశా పాల్గొన్నారు.



నవతెలంగాణ-సంగారెడ్డి



నవతెలంగాణ-సంగారెడ్డి



నవతెలంగాణ-న్యాల్ కల్



నవతెలంగాణ-ఝరాసంగం



నవతెలంగాణ-జహీరాబాద్



నవతెలంగాణ-రామచంద్రాపురం



నవతెలంగాణ-కంది



నవతెలంగాణ-సదాశివపేట



నవతెలంగాణ-సంగారెడ్డి



నవతెలంగాణ- సదాశివపేట



నవతెలంగాణ- కొండాపూర్



నవతెలంగాణ-సదాశివపేట



నవతెలంగాణ-మెదక్ రూరల్

గొల్ల కురుమలకు పెద్దపీట

- ఎమ్మెల్యే క్రాంతి కిరణ్

నవతెలంగాణ-రాయి కోడ్



బీఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం గొల్ల కురుమలకు పెద్దపీట వేస్తుందని స్థానిక ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని శంశోద్దీన్‌పూర్ గ్రామంలో బీరప్పల జాతర ఉత్సవాలలో పాల్గొని దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆయనకు శాలువ పూలమాలతో సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, బీఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం గొల్ల కురుమలకు గొర్ల పంపిణీ ద్వారా ప్రతి కుటుంబానికి చేయూతనిస్తుందని ఆయన అన్నారు. మండలంలో గొల్ల కురుమలు అత్యధికంగా ఉన్నారన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో దొడ్డి కొమురయ్య చేసినటువంటి సేవలు మరువలేని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నాగేష్ కురుమ, గ్రామ సర్పంచ్ నర్సింలు నాయకులు మల్లేష్ కురుమ, నారాయణ ,రాజు, నరసింహులు ,సర్పంచులు సంగమేశ్వర్ పటేల్ ,ఎంపీటీసీ నిరంజన్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారుతి, నాయకులు కృష్ణారెడ్డి, రాజు ,తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ సీపీఆర్‌పై అవగాహన పెంచుకోవాలి

- జిల్లా ఎస్పీ ఎం.రమణకుమార్

నవతెలంగాణ-సంగారెడ్డి



అత్యవసర సమయంలో సీపీఆర్ ప్రథమ చికిత్స ద్వారా ఎంతో మంది ప్రాణాలను కాపాడొచ్చని, ప్రతి ఒక్కరూ సీపీఆర్‌పై అవగాహన పెంచుకోవాలని జిల్లా ఎస్పీ ఎం.రమణకుమార్ అన్నారు. సోమవారం పోలీస్ కల్యాణ మండపంలో ఎస్పీ ఆదేశానుసారం వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బందికి సీపీఆర్‌పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్డియోపల్మనరీ రిసేసిటేషన్, ఆటోమేటిక్ ఎక్స్టర్నల్ డిఫిబ్రిలేటర్ వచ్చినప్పుడు, యాక్సిడెంట్ జరిగినప్పుడు ఏవిధంగా స్పందించాలి. చేయాల్సిన సపోర్ట్, ప్రథమ చికిత్సపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డా.రోహిత్, మనుజ మాట్లాడుతూ హార్ట్ ఎటాక్ వచ్చినప్పుడు, ఎవరైనా యాక్సిడెంట్స్ గురైనప్పుడు అత్యవసర సమయంలో ఏమి చేయాలో చాలామందికి తెలియదన్నారు. ఆ గోల్డెన్ అవర్‌లో వారిని సీపీఆర్‌తో చాలావరకు బతికిస్తుందన్నారు. మొదటగా చేయవలసిన ప్రథమ చికిత్స వ్యక్తి భుజం తట్టి గట్టిగా పిలవాలన్నారు. హార్ట్ బీట్ ఉందో లేదో చెక్ చేయాలన్నారు. అంబులెన్స్‌కు సమాచారం అందించాలన్నారు. అనంతరం ఆ వ్యక్తిని సమతల నేలపై పడుకోబెట్టి ఛాతిపై మన రెండు అరచేతులతో నొక్కుతూ నోటి ద్వారా కృత్రిమ శ్వాస అందిస్తూ ఇలా రెండు మూడు సార్లు చేయడం వలన రక్త ప్రసరణ జరిగి జీవం పొందే అవకాశం ఉంటుందన్నారు. డీఎస్పీ బాలాజీ, ఎఆర్ డీఎస్పీ పి జనార్దన్, డి.సి.ఆర్.బి సి.ఐ. రమేష్, ఆర్.ఐ. లు కృష్ణ, డానియెల్, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించాలి

- అదనపు కలెక్టర్ వీరారెడ్డి

నవతెలంగాణ-సంగారెడ్డి



ప్రజావాణిలో ఆర్జీదారుల నుంచి అందిన దరఖాస్తులను పరిశీలించి, త్వరితగతిన పరిష్కరించాలని అదనపు కలెక్టర్ వీరారెడ్డి జిల్లా అధికారులకు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ గ్రీవెన్స్‌హాల్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఆర్జీదారుల నుండి ఆయన ఫిర్యాదులను స్వీకరించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించడానికి చొరవ చూపాలని సూచించారు.వివిధ సమస్యలకు సంబంధించి మొత్తం 16 దరఖాస్తులు వచ్చాయని, అందులో భూ సమస్యలకు సంబంధించి 6, ఇతర శాఖలకు సంబంధించి 10 దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. దరఖాస్తుదారుల నుండి అందిన దరఖాస్తులను పరిష్కరించడంపై ఆయా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు, రెవిన్యూ డివిజనల్ అధికారులు, పాల్గొన్నారు.



పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలి

నవతెలంగాణ- కొండాపూర్

మండలంలో ఎంపీడీవో కార్యాలయం వద్ద జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలంటూ కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి రామచందర్ సోమవారం సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం రెగ్యులర్ చేయాలని అన్నారు. జేపీఎస్ లను రెగ్యులర్ చేస్తూ నాలుగు సంవత్సరాల ప్రొహిబిషన్ కాలాన్ని సర్వీస్ కాలంగా గుర్తించాలి.ఓపిఎస్ లను జెపిఎస్ లగా రెగ్యులర్ చేయాలన్నారు. విధి నిర్వహణలో మరణించిన జూనియర్ పంచాయతీ కార్యదర్శుల కుటుంబాలకు ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం అందేలా అలాగే ఇంట్లో ఒకరికి కారుణ్య నియమాకం ద్వారా ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జెపిఎస్లకు సీనియర్ అసిస్టెంట్ పే స్కేల్ ఇవ్వాలన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఇప్ప టికైనా ముఖ్యమంత్రి కెసిఆర్ ఇచ్చిన హామీ ప్రకారం జీవో వచ్చేంతవరకు ఈ సమ్మెను పెద్ద ఎత్తున ఆందోళనల కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు వనజ, కోశాధికారి లోకేష్, జనరల్ సెక్రెటరీ రజిని, ఉమెన్ కన్వీనర్ లావణ్య, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

సీపీఎస్ రద్దు చేయాలి



- 8 గంటల పని విధానం అమలు చేయాలి
- టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కోశాధికారి

టి.లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-సంగారెడ్డి

8 గంటల పని విధానం అమలు చేయాలని, సీపీఎస్ రద్దు చేయాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కోశాధికారి టి.లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం మేడే సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ సంగారెడ్డి జిల్లా కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లక్ష్మారెడ్డి హాజరై మాట్లాడుతూ కార్మికుల, ఉద్యోగ, ఉపాధ్యాయుల ఐక్యత సాధించాలని, ఐక్యతతో 8 గంటల పని విధానాన్ని నిలబెట్టుకోవాలన్నారు. అసంబద్ధమైన కాంట్రిబ్యూటరి పెన్షన్ పథకాన్ని రద్దు చేయించుకోవాల్సిన అవసరం ఉన్నదన్నారు. దీనికోసం టిఎస్ యుటిఎఫ్ నిరంతరం ప్రయత్నిస్తుందన్నారు. రాబోయే కాలంలో మిగతా అన్ని సంఘాలతో కలుపుకొని ఉద్యమం ఉధృతం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. సాయిలు, జిల్లా కార్యదర్శులు బి. సాయితేజ, వి. అనురాధ నాయకులు ఎం.విజయనంద్, ఎం.జ్యోతి, సాయన్న బి.కృష్ణ, జగన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

4వ రోజూ జూనియర్ పంచాయతీ కార్యదర్శుల నిరవధిక సమ్మె

నవతెలంగాణ జోగిపేట



తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన సమ్మె సోమవారం 4వ రోజుకు చేరుకుంది. ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో కళ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలియజేశారు. కార్యక్రమంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు వినీత్, కృష్ణ, సాయి, నరసింహ గౌడ్, మనోజ్, మీన, శ్రీ హర్ష, భాగ్యలక్ష్మి, పుష్పలత, పవన్, అశోక్, రాము, నాగరాజు, నర్సింలు, ప్రదీప్, లింగా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించిన సర్పంచ్

నవతెలంగాణ-తొగుట



ప్రజల కంటి సమస్యలు పరిష్కరించేందుకు సీఎం కేసీఆర్ కంటి వెలుగు శిబిరాన్ని ఏర్పాటు చేశారని సర్పంచ్ సిలివేరి జ్యోతి మల్లారెడ్డి అన్నారు.సోమ వారం మండలం లోని జప్తి లింగారెడ్డి పల్లి గ్రామం ఏఎంసి దోమలు కొమురయ్య తో కలిసి కంటి వెలు గు శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అనేక మంది ప్రజలు కంటి సమస్యతో బాధపడుతున్నారని అన్నారు.అలాంటి వారికి కంటి సమస్యలు పరిష్కరించాలని ఉద్దేశ్యం రాష్ట్ర వ్యాప్తంగా కంటి వెలుగు 2 కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. పెద్దలు చెప్పినట్లు కండ్లు లేకుంటే కలియోగం ము నిగినట్లే అన్నా నానుడి నిజాన్ని గ్రహించిన సీఎం కంటి వెలుగు ఏర్పాటు చేయడం సంతోష కరం అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ దోమల కొమురయ్య,మాజీ ఏఎంసి చైర్మన్ బక్క కనకయ్య ఉప సర్పంచ్ సురేష్,వైద్య అధికారి డాక్టర్ రాధకి షన్,డాక్టర్ సాగారిక, ఏఎన్ఎం లక్ష్మి,హెల్త్ అసిస్టెం ట్ రాములు, పంచాయతీ కార్యదర్శి రాములు, అంగన్వాడీ టీచర్ శ్యామల, ఆశా కార్యకర్తలు పద్మ,శారద, సునంద, భాగ్యలక్ష్మి వినోద, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ కార్యదర్శుల సమ్మె తీవ్రతరం

నవ తెలంగాణ - న్యాల్కల్



మండలంలో పంచాయతీ జూనియర్ కార్యదర్శులు కండ్లకు గంతలు కట్టుకొని తమ నిరసన చేపట్టారు. ఎంపీడీవో ఆఫీస్ ముందు జూనియర్ సెక్రెటరీ ప్రభుత్వం సమస్యలు పరిష్కరించకుండా తమ పట్ల నిర్లక్ష్య ధోరణి చేయడం సరికాదని మండల జెపిఎస్ ల సంఘం అధ్యక్షుడు సంతోష్ కుమార్ అన్నారు. సోమవారం పంచాయతీ కార్యదర్శులకు బిజెపి నాయకులు మద్దతు తెలిపారు. సమ్మెకు మద్దతు తెలుపుతూ బిజెపి నాయకులు మాట్లాడుతూ కార్యదర్శుల పట్ల ప్రభుత్వం రెగ్యులేషన్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యదర్శులు కృష్ణ ప్రతాప్ రెడ్డి , మల్లేష్ , ఈశ్వర్ , చరణ్ రాజ్ , బిజెపి నాయకులు రాంచందర్ , ఉన్నారు.

కంటి వెలుగు బృహత్తర కార్యక్రమం


గడ ప్రత్యేక అధికారి ముత్యంరెడ్డి

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)



దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రతి ఒక్కరికి కంటి సమస్యలు లేకుండా ఉండే విదంగా వారి దగ్గరకే వచ్చి పరీక్షలు చేసి ఉచితంగా శస్త్ర చికిత్సలు అద్దాలను అందజేస్తున్న కంటి వెలుగు కార్యక్రమం ఒక బృహత్తర కార్యక్రమమని గడ ప్రత్యేక అధికారి ముత్యంరెడ్డి పేర్కొన్నారు. సోమవారం తూప్రాన్ మండలంలోని ఆదర్శ గ్రామం మల్కాపూర్‌లో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరు కంటి వెలుగు కార్యక్రమంలో పాల్గొని ఉచితంగా పరీక్షలు చేయించుకుని మందులను అద్దాలను పొందాలని సూచించారు. అవసరమైన వారికి ఉచితంగా శస్త్ర చికిత్సలు చేయిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మన్నె మహాదేవి నవీన్, ఎంపీటీసీ పంజాల వెంకటమ్మ, ఉపసర్పంచ్ ఆంజేయులు, ఎంపీవో రమేష్, వైద్యాధికారి ఆనంద్‌తో పాటు వైద్య సిబ్బంది, మేకిన్ మల్కాపూర్ యూత్, ప్రజలు పాల్గొన్నారు.

నవతెలంగాణ



మెదక్

మంగళవారం 02 మే 2023

కార్మికులు ఐక్యంగా ఉండి పోరాడాలి

నవతెలంగాణ-టేక్మాల్



దోపిడి వర్గాన్ని ఎదిరించి శ్రామికవర్గం గెలిచిన రోజును ప్రపంచ కార్మికులు గుర్తుంచుకునే విధంగా మేడే ను నిర్వహించుకోవడం హర్షించదగ్గ విషయమని సీఐటీయూ మండల అధ్యక్షులు చింత పెంటయ్య అన్నారు. సోమవారం స్థానిక బస్టాండ్ ఆవరణంలో సీఐటీయూ జెండా ఎగరవేసిన అనంతరం ఆయన కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. కార్మికులందరూ కలిసికట్టుగా ఉండి పోరాటం చేస్తేనే ఉద్యమాలు విజయవంతం అవుతాయని పారిశ్రామిక విప్లవం గుర్తు చేస్తుందని చెప్పారు. అనంతరం బస్టాండ్ ఆవరణంలో సీఐటీయూ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో, తుకారం, సుధాకర్, సత్యమ్మ దుర్గమ్మ గంగమ్మ, బక్క సిద్దు, యాదమ్మ, దుర్గేష్, ఆశయ్య, మురళి, సదానందం, సిద్ధిరాంలు ఉన్నారు.

ఘనంగా మేడే ఉత్సవాలు









నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్

అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా తూప్రాన్ మనోహరాబాద్ మండలాల్లో కార్మిక నాయకులు, కార్మికులు ఘనంగా నిర్వహించారు. సోమవారం 135 వ మేడే సందర్భంగా తూప్రాన్ మనోహరాబాద్ మండల వ్యాప్తంగా వివిధ గ్రామాలలో సీఐటీయూ, ఏఐటియుసి, బీఆర్టియు వివిధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జెండా కార్యక్రమాలు చేపట్టారు తూప్రాన్ ఏ, డి విద్యుత్ కార్యాలయం వద్ద తెలంగాణ స్టేట్ యునైటెడ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆస్పత్రి వద్ద పనిచేసే కార్మికులతో సీఐటీయూ జెండావిష్కరిస్తూ వివిధ రంగాల ఆధ్వర్యంలో వివిధ గ్రామాలలో జెండా కార్యక్రమాన్ని చేపట్టారు. తూప్రాన్ మండల కేంద్రంలో ఆస్పత్రి వద్ద సీఐటీయూ మెదక్ జిల్లా అధ్యక్షులు ఏ.మహేంధర్ రెడ్డి జెండా ఆవిష్కరణ చేస్తూ మెదక్ జిల్లాలో ఉన్న కార్మిక వర్గాల అందరికీ 135వ మేడే శుభాకాంక్షలు తెలియజేస్తూ గతంలో కార్మికుల హక్కుల కోసం పోరాటం చేసిన దినం మేడే అని, మేడే స్ఫూర్తితో కార్మికులు అందరూ పోరాటం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లుగా చేస్తూ కార్మిక హక్కులను హరించే ప్రయత్నం చేస్తుందని, ప్రభుత్వ సంస్థలన్నిటిని ప్రైవేటీకరణ చేస్తుందని 100 మందిలో 10 శాతం ఉన్న వారికి ప్రభుత్వ సంస్థలన్నీ ధారదత్తం చేస్తుందని వీటన్నిటికీ వ్యతిరేకంగా కనీస వేతనాల కోసం, కార్మికుల హక్కుల కోసం, ప్రభుత్వ సంస్థలను ప్రైవేటీకరణ చేయకుండా వీటన్నిటికీ వ్యతిరేకంగా కార్మిక వర్గం ఐక్యమై పోరాటం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారన్నారు. మేడేస్ఫూర్తితో కార్మికులందరూ ఐక్యంగా ఉండి పోరాటం చేయాలన్నారు. మనోహరాబాద్ మండలంలోని దండుపల్లి వద్ద ఐటీసీ పరిశ్రమలో అలాగే ఇండస్ మెడికేర్ పరిశ్రమలో కార్మిక నాయకులు చిట్కుల్ మైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్‌టీయూ జెండాను ఆవిష్కరించారు. అలాగే మండల కేంద్రంలో సీఐటీయూ గ్రామపంచాయతీ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఆసిఫ్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికులతో కలిసి సీఐటీయూ జెండాను ఆవిష్కరించి కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గూడాల రవీంద్ర ప్రసాద్, నర్సింలు స్వామి,జీవన్, శ్రీను,హనుమంత్, బిక్షపతి,మాధవి,లక్ష్మి, అనిత సంఘాల కార్మికులు తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ-నిజాంపేట

మండల వ్యాప్తంగా మేడే సందర్భంగా కార్మిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు నిజాంపేట మండలకేంద్రంలో సోమవారం సీఐటీయూ, హమాలీసంఘం ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. అదేవిధంగా నార్లపూర్ గ్రామంలో కార్మిక సంఘం యూనియన్ సభ్యులు ఏర్పాటు చేసిన జెండావిష్కరణ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ అమర సేనా రెడ్డి, మండల జెడ్పీటీసీ పంజా విజయ్ కుమార్ ముఖ్యఅతిథిలుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా కార్మికుల శ్రమను గుర్తించే రోజు మేడే అని అన్నారు. కార్మిక సోదరులందరికీ మేడేదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.కార్మిక సోదరులు తప్పకుండా ఇన్సూరెన్స్ చేయించుకోవాలన్నారు. అనుకోకుండా ప్రమాదాలరే గురైతే వారికి కుటుంబానికి ఇన్సూరెన్స్ అండగా నిలుస్తుందన్నారు. తప్పకుండా కార్మిక సోదరులు ఇన్సూరెన్స్ చేయించుకోవాలన్నారు. వచ్చే మేడే వరకు కార్మిక సోదరులకు అందుబాటులో ఫౌండేషన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. సీఐటీవై మండల కన్వీనర్ నీలం బాబు మాట్లాడుతూ మొదటగా కార్మికులకు 12 గంటల పని ఉండేదని 8 గంటల వరకే పని కల్పించాలని కార్మికుల పోరాటమే మేడేగా జరుపుకుంటున్నామన్నారు ఈ కార్యక్రమంలో నార్లపూర్ ఎంపిటిసి రాజిరెడ్డి,, నిజాంపేటప్రముఖ సంఘ సేవకులు మాజీ ఎంపిటిసి తమ్మలి రమేష్, హమాలీ కార్మిక సంఘం అధ్యక్షులు జాల నర్సింలు, ఉపాధ్యక్షులు మంగలి బిక్షపతి, కార్యదర్శి బండారి నరసింహులు , కోశాధికారి కొమ్మాట ఎల్లం , గవ్వల మహేష్ ,కారోబార్ కొండల్ రెడ్డి, పారిశుద్ధ కార్మికులు యేసు ,శ్యామల కుమార్ నరసవ్వ, కిషన్ , ఇందిరా, నాగవ్వ రవి మైసయ్య ,రాములు ,మల్లేశం,తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-వెల్దుర్తి

అంతర్జాతీయ కార్మిక దినోత్సవం పురస్కరించుకొని మండల వ్యాప్తంగా అసంఘటిత రంగ కార్మికులు ఏకమై సీఐటీయూ మండల కార్యదర్శి గౌరీ, వీఆర్ఏల సంఘం జిల్లా అధ్యక్షుడు తిక్కల పోచయ్య ఆధ్వర్యంలో అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయం ఆవరణంలో సీఐటీయూ జెండా ఆవిష్కరించారు మండల వ్యాప్తంగా ఉరువాడ కార్మిక లోకం ఏకమై మండల పరిధిలో బండపోసర్ పల్లి రామయ్య పల్లి ఈదులపల్లి గ్రామాల్లో గౌరీ ఆధ్వర్యంలో బైకులకు ఎర్రజెండాలు కట్టుకొని పురవీధుల గుండా తిరుగుతూ సీఐటీయూ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. వెల్దుర్తి బస్టాండ్ ఆవరణంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద మాసాయిపేట మండల కేంద్రంలో జాతీయ రహదారి పక్కన సీఐటీయూ జెండా ఎగరవేసి ఘనంగా కార్మికులు సంబరాలు నిర్వహించారు. కార్మికుల ఐక్యత వర్ధిల్లాలంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు, హమాలీ కార్మికులు పారిశ్రామిక రంగంలో పనిచేసే కార్మికులు అందరూ ఏకమై మాసాయిపేట వెల్దుర్తి పట్టణంలో పనిచేసే కార్మికులు ఉమ్మడిగా ఏకమై మేడే ఉత్సవాలను నిర్వహించారు.

శివంపేటలో ఘనంగా మేడే సంబరాలు



నవ తెలంగాణ-నర్సాపూర్

శివంపేట మండల పరిధిలోని వివిధ గ్రామాలలో సీఐటీయూ ఆధ్వర్యంలో ఆయా రంగాల కార్మికులు మేడేను సోమవారం ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని శభాష్ పల్లి వద్ద ఉన్న సుగుణ ఫీడ్ డ్రైవర్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో జెండా ఎగురవేశారు. చిన్న గొట్టిముక్కుల గేటు వద్ద ఆటో యూనియన్ ఆధ్వర్యంలో సీఐటీయూ జెండాను ఎగరవేశారు. మండల కేంద్రంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు మహేందర్ రెడ్డి సిఐటియు జెండాను ఎగరవేశారు. మేడే స్ఫూర్తితో కార్మికులందరూ ఐక్యంగా ఉండి తమ హక్కులను సాధించుకోవాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు మహేందర్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో శంకర్, ప్రభాకర్, లక్ష్మణ్, నరసింహులు, కృష్ణవేణి ,నవీన్, నవీన్ గౌడ్, సలీం ,రజినీకాంత్, రాజకుమార్, వివిధ రంగాల కార్మికులు పాల్గొన్నారు.

పంచాయితీ భవనానికి నిధులు మంజూరు చేయండి

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)



జెడ్పీ చైర్‌పర్సన్ ర్యాకల హేమలత శేఖర్‌గౌడ్ దత్తత గ్రామం గౌతోజిగూడ గ్రామానికి నూతన గ్రామ పంచాయితీ భవన నిర్మాణానికి నిధులను మంజూరు చేయాలని సోమవారం హైదరాబాద్‌లోని పంచాయితీ రాజ్ డిప్యూటీ కమీషనర్ రామారావ్‌కు గ్రామ ఉపసర్పంచ్ జిల్లా ఉపసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు పంచమి రేణుకుమార్ వినతి పత్రం అందజేశారు. గత నాలుగు సంవత్సరాల క్రితం రాష్ట్ర ప్రభుత్వం నూతన గ్రామపంచాయితీలను ఏర్పాటు చేసింది. కాగా పర్కిబండ గ్రామపంచాయతి నుంచి గౌతోజిగూడ గ్రామం పంచాయతీగా ఏర్పడింది. అప్పటి నుంచి గ్రామంలోని టీసి కమ్యూనిటీ హాలులోనే పంచాయతీని ఏర్పాటు చేసి కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. దాంతో నూతన భవన నిర్మాణానికి నిధులను మంజూరు చేయాలంటూ జిల్లా ఉపసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు, గ్రామ ఉపసర్పంచ్ పంచమి రేణుకుమార్ పంచాయతీరాజ్ డిప్యూటీ కమీషనర్‌కు వినతి పత్రం అందజేశారు. దాంతో ఆయన నిధుల మంజూరిపై సానుకూలంగా స్పందించినట్టు రేణుకుమార్ తెలిపారు. .

ఐక్య పోరాటాలతోనే సమస్యల పరిష్కారం

సీఐటీయూ రాష్ట్ర నాయకులు ఎండి సర్దార్



నవతెలంగాణ-రేగోడు

ఐక్య పోరాటలతోనే కార్మికుల సమస్యలు పరిష్కారం అవుతాయని సీఐటీయూ రాష్ట్ర నాయకులు పిఏసిఎస్ ఎంప్లాయిస్ ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షులు ఎండి సర్దార్ అన్నారు. సోమవారం మేడే దినోత్సవం సందర్భంగా రేగోడులోని అంగన్వాడి, హమాలీ, గ్రామ సేవకులతో కలిసి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడేది ఎర్రజెండాలు మాత్రమేనని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ తెచ్చి కార్మికుల జీవితాలతో చెలగాటమడుతుందన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నర్సింలు, ఎంపీటీసీ గొల్ల నర్సింలు, పిఆర్టియు మండల అధ్యక్షులు అంజిబాబు ,అంగన్వాడి కార్మికులు, గ్రామ సేవకులు, తదితరులు పాల్గొన్నారు..

ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

కలెక్టర్ రాజర్షి షా

నవతెలంగాణ-మెదక్ రూరల్



భవన, ఇతర నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికుల కోసం నిర్వహిస్తున్న ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకొని సంపూర్ణ ఆరోగ్య పరీక్షలు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. కార్మిక దినోత్సవం సందర్భంగా సోమవారం స్థానిక బాలుర జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఆరోగ్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన, ఇతర నిర్మాణ బోర్డు ద్వారా కార్మిక శాఖలో గుర్తింపు పొందిన కార్మికుల కోసం కామన్ సర్వీస్ సెంటర్ హెల్త్ కేర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హెల్త్ కేర్ లో సంపూర్ణ ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాస్, సహాయ లేబర్ అధికారి రాజు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

పంచాయతీ కార్యదర్శుల సమ్మెకు డిబిఎఫ్ మద్దతు

నవతెలంగాణ-మెదక్ రూరల్



ప్రోహిబిషన్ కాలన్ని పూర్తి చేసిన జూనియర్ పంచాయతీ, ఓటిఎస్ కార్యదర్శుల ఉద్యోగాలను క్రమబద్ధీకరణ చేయాలని డిమాండ్ చేస్తు సమ్మె చేస్తున్న కార్యదర్శులకు దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ మద్దతు ప్రకటించారు. సోమవారం మెదక్ కలెక్టరేట్ ముందు మేడే సందర్భంగా సమ్మెలో వున్న కార్యదర్శులకు మద్దతు ప్రకటించారు.

పారిశుద్ధ కార్మికులకు నిత్యావసర సరుకుల పంపిణీ

నవతెలంగాణ-చిలిపిచేడ్



మండల పరిధిలోని గంగారం గ్రామంలో పారిశుద్ధ్య కార్మికులకు సోమవారం బట్టలు, నిత్యావసర, సరుకులు నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామానికి మరింత సేవకు తన జీవితం అంకితం చేస్తానని అన్నారు. పేద బడుగు బలహీన వర్గాలకు ఎల్లప్పుడు తన సేవలు అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో గంగారం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకురాలు విజయమ్మ , బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు..

ధాన్యాన్ని యుద్ధప్రతిపాదికన కొనుగోలు చేయాలి

డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్

నవతెలంగాణ-మెదక్ రూరల్



ధాన్యాన్ని ప్రభుత్వం యుద్ధ ప్రతిపాదికన కొనుగోలు చేసి రైతులను అదుకోవాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ డిమాండ్ చేశారు. సోమవారం పిల్లికొట్టాల గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ధాన్యం కొనుగోలు కేంద్రానికి తెచ్చి 20 రోజులు దాటుతున్న కొనుగోలు చెయడం లేదని రైతులు శంకర్‌కు వివరించారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట ఆకాల వర్షానికి తడిసి మొలకలు వస్తున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. 15 ఎకారాలు కౌలుకు తీసుకొని ఎకరానికి 6 క్వింటాల్ ధాన్యం భూ యజమానికి ఏట్లా ఇవ్వాలని కౌలు రైతు వెంకటేశం ప్రశ్నించారు. వర్షానికి సగం పొలంలోనే రాలిపోయిందని, మరో సగం కొనుగోలు కేంద్రానికి తెస్తే సరైన సమయంలో కొనుగోలు చేయక పోవడం వల్ల తడిసి ముద్దయిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కోరారు. పంట నష్ట పరిహారాన్ని కౌలు రైతులకు చెల్లించాలని కోరారు. ధాన్యం కొనుగోలులో ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని విడనాడి కొనుగోలు చేయాలని శంకర్ డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ కొనుగోలు కేంద్రాలను తనీఖీ చేసి ధాన్యం కొనుగొలును త్వరగతిన పూర్తి చేయడానికి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

అన్ని వర్గాలకు అంబేద్కర్ ఆరాధ్యుడు

- 140 కోట్ల ప్రజలు పూజించేది భారత రాజ్యాంగం
- బానిసత్వం నుంచి విముక్తి చేసిన మహనీయుడు
- ప్రజా యుద్ధ నౌక గద్దర్



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

హిందువులు, భగద్గీతను, ముస్లీంలు ఖురాన్‌ను, క్రిస్టియన్‌లు బైబిల్‌ను పూజింస్తారని కానీ భారత దేశంలోని 140 కోట్ల ప్రజలు పూజించేది కేవలం భారత రాజ్యాంగమేనని అంబేద్కర్ అన్ని వర్గాలకు ఆరాధ్యుడని ప్రజా యుద్ధ నౌక గద్దర్, రాష్ట్ర ఫారెస్టు కార్పొరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ సుధాకర్‌రెడ్డి, రాష్ట్ర మాజీ ఫుడ్స్ చైర్మన్ ఎలక్షన్‌రెడ్డిలు పేర్కొన్నారు. సోమవారం మనోహరాబాద్ మండలం కాళ్ళాకల్‌లో అరుంధతి యువసేన సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ అణగారిన వారి అభ్యున్నతి కోసం పాటుపడ్డాడని తెలిపారు. సుమారు రెండు సంవత్సరాల పాటు కష్టపడి భారత రాజ్యాంగాన్ని రచించారన్నారు. ఆయన రచించిన రాజ్యాంగం ప్రకారమే ప్రతి ఒక్కరికి హక్కులను కల్పించారన్నారు. మనకు ఓటు హక్కును కల్పించింది కూడా రాజ్యాంగమేనని అన్నారు. విగ్రహాలను పెట్టడమే కాదని ఆయన ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలని సూచించారు. చదువుతోనే జ్ఞానం పెరుగుతుందని ప్రతి ఒక్కరూ బాగా చదువుకోవాలని సూచించారు. హక్కుల గురించి తెలుసుకుని చైతన్యవంతులు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాష్ట్ర సర్పంచ్ ఫోరం ఉపాధ్యక్షులు నత్తి మల్లేష్ ముదిరాజ్, ఉమ్మడి మండలాల పీఏసీఎస్ చైర్మన్ మెట్టు బాలక్రిష్ణారెడ్డి, రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం వర్కింగ్ ప్రసిడెంట్ చిట్కుల్ మహిపాల్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు బాషబోయిన చంద్రశేఖర్‌ముదిరాజ్, సర్పంచ్ నాగభూషణం, తాజా మాజీ ఇంచార్జ్ సర్పంచ్ ఎస్సీ కాళీదాసన్, నాయకులు పురం రవిముదిరాజ్, ఉపసర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షులు పంచమి రేణుకుమార్, ఎంఆర్‌పీఎస్ నాయకులు మాసాయిపేట యాదగిరి, దండోర కళాలక్ష్మ బృందం రాష్ట్ర నాయకులు అశోక్, కోనాయిపల్లి ఉపసర్పంచ్ మన్నె ధర్మేందర్, అరుంధతి సంఘం నాయకులు మురళీలతో పాటు అధిక సంఖ్యలో నాయకులు వివిధ సంఘాల నాయకులు ప్రజలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పని చేసే ప్రతి ఒక్కరి పండగ మేడే

సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కదారి నాగరాజు

నర్సాపూర్‌లో ఘనంగా మేడే సంబరాలు



నవతెలంగాణ-నర్సాపూర్

పని చేసే ప్రతి ఒక్కరి పండగ మేడే అని సీఐటీయూ మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు కదారి నాగరాజు అన్నారు. సోమవారం మేడే సందర్భంగా నర్సాపూర్‌లో సీఐటీయూ ఆధ్వర్యంలో ఘనంగా మేడే కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కదారి నాగరాజు మాట్లాడుతూ కార్మికుల శ్రమను దోచుకోవాలని చూసిన వ్యవస్థపై తిరగబడి పోరాడి సాధించుకున్న హక్కు పని గంటల తగ్గింపు అన్నారు. అనంతరం మేడే స్తూపం ఎస్‌సి కమ్యూనిటీ హాల్ వద్ద ఏర్పాటు చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం , హమాలీ అడ్డలు , ఆటో అడ్డలు , మార్కెట్ యార్డు , సబ్ స్టేషన్ , ప్రభుత్వ దవాఖాన వద్దా ఆయా రంగాల కార్మికులు మేడే సందర్భంగా సీఐటీయూ జెండాను ఎగరవేశారు. అదేవిధంగా వివిధ గ్రామాలలో సీఐటీయూ జండాలు ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఆయా రంగాల కార్మికులు అన్నపూర్ణ, సురేష్ , ఆంజనేయులు , శ్రీనివాస్ , రాములు , మహేందర్ , అశోక్ , పుష్ప , సంగీత , రిజ్వాన , అనిత , ఎల్లయ్య , మహేష్ , సత్యనారాయణ , భీమేష్ , కాళిదాసు , శ్రీశైలం , రామచందర్ వివిధ రంగాల కార్మికులు మేడే కార్యక్రమంలో పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే మదన్ రెడ్డి

కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

నవతెలంగాణ-నర్సాపూర్



రైతుల సంక్షేమమే లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తుందని నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి అన్నారు . సోమవారం నర్సాపూర్ మండల పరిధిలోని కాగజ్ మద్దూర్. పెద్ద చింతకుంట .చిన్న చింతకుంట. నారాయణపూర్. బ్రాహ్మణపల్లి. తిరుమలాపూర్. తుజాల్పూర్. కాజీపేట్ . మంతూర్ .మహమ్మదాబాద్. చిప్పల్ తూర్తి. జక్కపల్లి .ఆత్మాపూర్ ఇబ్రహీంబాద్. గ్రామాలలో ఎమ్మెల్యే మదన్ రెడ్డి పర్యటించి. పిఎసిఎస్ .ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే మదన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ. రైతులకు మేలు చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులు పండించిన ధాన్యానికి మద్దతు ధర చెల్లించడం జరుగుతుందన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని మధ్యదళారులకు అమ్మి మోస పోవద్దని ప్రభుత్వం తరపున ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని అమ్మాలని సూచించారు. గత ఐదు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు రైతుల ధాన్యం తడిసిపోవడం బాధాకరమన్నారు. రైతులు అధైర్య పడాల్సిన అవసరం లేదని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకునేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అనంతరం నర్సాపూర్ పట్టణంలో ఐకెపి .పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే మదన్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ కో ఆప్షన్ సభ్యులు మన్సూర్, ఆత్మ కమిటీ చైర్మన్ గౌరి వెంకట్ రెడ్డి, ఎంపీపీ జ్యోతి సురేష్ నాయక్, జెడ్పీటీసీ బబ్యా నాయక్, నర్సాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ నహీముద్దీన్, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వెంకట నర్సింగ్ రావు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు భోగచంద్రశేఖర్, సర్పంచుల పోరం మండల అధ్యక్షులు జితేందర్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు పైడి శ్రీధర్ గుప్తా, హబీబ్ ఖాన్, పంబల బిక్షపతి, కుమ్మరి నాగేష్, ఆంజనేయులు , ఆయా గ్రామాల సర్పంచులు శివకుమార్, సురేష్ గౌడ్, శ్యామల లక్ష్మణ్ గౌడ్, హేమలత మదన్మోహన్, సేనాధిపతి, వెంకటలక్ష్మి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

పంటలను పరిశీలించిన జిల్లా పంచాయతీ అధికారి

నవతెలంగాణ-నిజాంపేట



మండల పరిధిలోని గ్రామాలలో అకాల వర్షాలకు నష్టపోయిన పంటలను జిల్లా పంచాయితీ అధికారి సాయిబాబా పరిశీలించారు. తహశీల్దార్, మండల వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారితో కలిసి నష్టపోయిన వరి పంటలను, మామిడి తోటలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు నష్టపోయిన రైతుల వివరాలు సేకరించి పంట నష్టం గణన ప్రొఫార్మా ప్రకారంగా సేకరించి 2 రోజుల్లోగా వివరాలు అందజేయాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. పంట నష్ట వివరాలను కూడా కలెక్టర్ కు అందజేయడం జరుగుతుందని తెలిపారు . ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ గంగా ప్రసాద్ మండల వ్యవసాయ అధికారి సతీష్ కుమార్ వ్యవసాయ విస్తరణ అధికారి కావేరి రైతులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-మెదక్ రూరల్



రోడ్డు ప్రమాదాల నివారణకు జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ, రాష్ట్ర రహదారుల ఇంజనీరింగ్ అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో అదనపు కలెక్టర్ రమేష్‌తో కలిసి రోడ్డు భద్రత కమిటీ సమావేశంలో మాట్లాడుతూ మానవ తప్పిదాలు, రోడ్డు నిర్మాణంలో కొన్ని లోపాల వల్ల ప్రమాదాలు జరుగుతూ మృత్యువాత పడుతుండడం బాధాకరమన్నారు. ప్రతి ఒక్కరు రోడ్డు నిబంధలను పాటించేలా చూడాలని, అధికారులు కూడా బ్లాక్ స్పాట్ లుగా గుర్తించిన ప్రాంతాలలో రుంబుల్ స్ట్రిప్స్, స్టడ్స్ , సూచిక బోర్డులు, బ్లింకర్స్ వంటివి ఏర్పాటు చేయడంతో పాటు అవసరమైన ప్రాంతాలలో సి.సి. కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో యెన్.హెచ్. ఆర్ ఈ విజయ రాజు, ప్రాజెక్ట్ హెడ్ ప్రభాకర్ రెడ్డి, 76-డి యెన్.హెచ్ ఆర్ ఈ రమేష్, ఆర్ అండ్ బి ఈ ఈ వెంకటేశం, రామకృష్ణ, జిల్లా రవాణాధికారి శ్రీనివాస్ గౌడ్, డిఎస్పీ సైదులు, ఆబ్కారీ పర్యవేక్షకులు రజాక్, ఆర్టీసీ డిఎమ్ రవిచంద్రన్, తూప్రాన్ మునిసిపల్ కమీషనర్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

జెడ్పీ సమావేశంలో పాల్గొన్న జెడ్పీటీసీ

నవ తెలంగాణ-టేక్మాల్



జిల్లాలో 2002 2003 సంవత్సరానికి మంజూరైన ఎస్సీ కార్పొరేషన్ నిధులను ఇంకా విడుదల చేయలేదని టేక్మాల్ జెడ్పిటిసి సర్వని సరోజ మల్లేశం అన్నారు. సోమవారం మెదక్ జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన స్టాండింగ్ కమిటీ సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఎస్సీ సంక్షేమం కోసం విడుదల కావాల్సిన కార్పొరేషన్ నిధులు ఇప్పటివరకు, విడుదల కాకపోవడంతో లబ్దిదారులు ఇబ్బంది పడుతున్నారు అన్నారు. కార్పోరేషన్ నిధులకు బదులుగా దళిత బంధు నిధులను ఇస్తున్నామని, నిబంధనతో వీటిని పక్కదారి పట్టించడం సరికాదని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఎస్సీ కార్పొరేషన్ నిధులు మంజూరు చేయాలని ఆమె అధికారులను డిమాండ్ చేశారు. మెదక్ జిల్లా ప్రజా పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్థాయి సంఘం సమావేశాలో జిల్లా సాంఘీక సంక్షేమ స్టాండింగ్ కమిటీ సభ్యులు టేక్మాల్ జెడ్పీటీసీ సర్వాణి సరోజ 6వ స్థాయి సంఘం (సాంఘీక సంక్షేమ) యొక్క సమావేశం లో పాల్గొని యస్ సి యస్ టీ ,బీసీ లకు సంక్షేమ పథకాలకు సంబంధించిన రుణాల గురించి, సంక్షేమ వసతి గృహాలలో పరిస్థితులపైన జిల్లా అధికారులతో చర్చించారు. వారితో కొడిపల్లి జెడ్పీటీసీ కవిత , జిల్లా పరిషత్ సీఇఓ శైలేష్ జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రైల్వే లైన్ సాధించిన సందర్భంగా సైకిల్ యాత్ర


జెండా ఊపి యాత్ర ప్రారంభించిన మెదక్ డీఎస్పీ సైదులు

నవతెలంగాణ-హవేలీ ఘనపూర్



మెదక్ రైల్వే సాధన సమితి ఆధ్వర్యంలో గతంలో నిర్వహించిన మెదక్ రైలు కోసం మెదక్ రైల్వే సాధన సమితి సభ్యులు ఎంఎల్ఎన్ రెడ్డి కుచన్ పల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయములో ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించి అక్కడి నుంచి తిరుపతి వరకు సైకిల్ యాత్ర బయలు దేరారు. ఈ యాత్రను మెదక్ డిఎస్పి సైదులు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా రైల్వే సాధన సమితి సభ్యులు మాట్లాడుతూ మెదక్ రైల్వే కోసం కొన్ని సంవత్సరాలుగా పోరాట ఫలితంగానే రైల్వే సాధించడం మెదక్ కళా సహకారం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, రైల్వే సాధన సమితి నాయకులు సుభాష్ గౌడ్,సర్పంచులు సవిత శ్రీకాంత్, దేవా గౌడ్, బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు రంజిత్ రెడ్డి,ఆయా పార్టీల నాయకులు రైల్వే సాధన సమితి సభ్యులు, తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు



నవతెలంగాణ-చిలిపిచేడ్ : తెలంగాణ రాష్ట్రానికే తలమాణికమైన సచివాలయ ప్రారంభోత్సవం సందర్భంగా కాంట్రాక్ట్ ఉద్యోగుల రెగ్యులరైజేషన్ ఫైల్‌పై సంతకం పెట్టిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కాంట్రాక్ట్ అధ్యాపకుల సంఘం మెదక్ జిల్లా ఉపాధ్యక్షుడు బెస్త రమేష్ సోమవారం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బానిస సంకెళ్ల నుంచి విముక్తి చేసి మా బ్రతుకుల్లో వెలుగులు నింపిన రాష్ట్ర ప్రభుత్వానికి సీఎం కేసీఆర్ కు, మంత్రి హరీశ్‌రావుకు కాంట్రాక్టు అధ్యాపకుల సంఘం మెదక్ జిల్లా తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

నవతెలంగాణ 4
సిద్దిపేట
మంగళవారం 02 మే 2023



అందరికీ ఆరాధ్యుడు వీరబ్రహ్మేంద్రస్వామి



నవతెలంగాణ-దుబ్బాక

భవిష్యత్తులో జరగబోయే చిత్రవిచిత్రాలను దైవానుగ్రహంతో ముందుగానే పసిగట్టి కాలజ్ఞానం రచించిన మహనీయుడు, అందరికీ ఆరాధ్యుడు "పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి" అని మయ బ్రహ్మ వడ్రంగి సంఘం అధ్యక్షుడు సుంకోజి శంకర్ కొనియాడారు. సోమవారం దుబ్బాక పురపాలిక కేంద్రంలో మయబ్రహ్మ వడ్రంగి సంఘం ఆధ్వర్యంలో పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధనోత్సవాలను నిర్వహించారు. మనుషులంతా సమానమేనని వీరబ్రహ్మేంద్రస్వామి చాటిచెప్పాడన్నారు. సుంకోజి వెంకట్ రాజ్, ప్రవీణ్, పుల్లూరి రాజు,బెజ్జంకి నాగభూషణం, నరసింహ చారి, యాదగిరి, సంతోష్, సురేష్ ఉన్నారు.

కార్మికులకు ఆరోగ్య బీమా కల్పించాలి

- సుంచు రమేష్



నవతెలంగాణ-చిన్నకోడూరు

సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులకు ఆరోగ్య భీమా కల్పించాలని ఐఎన్‌టీయూసీ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు సుంచు రమేష్ అన్నారు. మేడే సందర్భంగా చిన్నకోడూరు మండల కేంద్రంలో జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం 42 కార్మిక చట్టాలను కేవలం 4 కోడ్‌లుగా విభజించి కార్మికులకు తీరని అన్యాయం చేశారన్నారు. పరిశ్రమలను ప్రైవేటుపరం చేస్తూ కార్మికుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని అన్నారు.

జూనియర్ ఔట్‌సోర్సింగ్ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలి

- జూనియర్ పంచాయతీ కార్యదర్శులు న్యాయమైన డిమాండ్
- ప్రభుత్వం స్పందించే వరకు పోరాటం కొనసాగించండి
- రఘునందన్ రావు
- చంటి పిల్లలతో దీక్షకు హాజరైన జూనియర్ పంచాయతీ కార్యదర్శులు



నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

పంచాయతీ కార్యదర్శుల న్యాయమైన డిమాండ్ల నెరవేరుస్తూ ఔట్‌సోర్సింగ్ కార్యదర్శులను రెగ్యులరైజేషన్ చేయాలని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు అన్నారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శుల దీక్ష నాలుగో రోజుకు చేరుకున్న సందర్భంగా సోమవారం కలెక్టరేట్ వద్ద దీక్షను ఏర్పాటు చేశారు. ఈ దీక్షకు జిల్లా వ్యాప్తంగా 350 మంది జూనియర్ పంచాయతీ కార్యదర్శులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. పంచాయతీ కార్యదర్శుల దీక్షకు సంఘీభావం తెలుపుతూ రఘునందన్ రావు మాట్లాడారు. నాలుగు రోజులుగా శాంతియుతంగా రాష్ట్రవ్యాప్తంగా జెపిఎస్ ఓపిఎస్ లు దీక్ష చేస్తుంటే ప్రభుత్వం స్పందించకపోవడం విడ్డూరమన్నారు. ప్రభుత్వం నోటిఫికేషన్‌లో పేర్కొన్న విధంగా సర్వీస్ కౌంట్ చేస్తూ రెగ్యులరైజేషన్ డిమాండ్ చేశారు. కొత్త సెక్రటేరియట్‌లో జూనియర్ పంచాయతీ కార్యదర్శుల రెగ్యులరైజేషన్ ఫైల్‌పై సంతకం చేయాల్సిన ముఖ్యమంత్రి వారిని పట్టించుకోకపోవడం న్యాయం కాదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి జేపీఎస్‌ఓపిఎస్‌లను రెగ్యులరైజేషన్ చేయాలన్నారు న్యాయమైన డిమాండ్ల నెరవేరేంతవరకు పోరాటం కొనసాగించాలని సూచించారు. కార్యక్రమంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా అధ్యక్షులు నాగరాజు బీజేపీ జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి జిల్లాలోని ఆయా మండలాల జూనియర్ పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

స్మశాన వాటిక పనులు ప్రారంభం



నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాక పురపాలిక కేంద్రంలోని 14వ వార్డులో నూతనంగా నిర్మించ తలపెట్టిన బాబు జగ్జీవన్ రామ్ సంఘ స్మశాన వాటిక పనులకు మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి,కో-ఆప్షన్ సభ్యుడు ఆస స్వామి, జగ్జీవన్ రామ్ సంఘం అధ్యక్షుడు ఇస్తారిగల్ల ఎల్లంతో కలిసి వార్డు కౌన్సిలర్ ఆస యాదగిరి సోమవారం శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. వారు మాట్లాడుతూ, టీయుఎఫ్ఐడీసీ నిధుల నుంచి రూ.20 లక్షల వ్యయంతో ఈ స్మశాన వాటిక నిర్మాణ పనులు చేపడుతున్నామన్నారు. మరిన్ని నిధులు అవసరమైతే కూడా మంజూరు చేస్తామని ఎంపీ హామీ ఇచ్చాడన్నారు. సహకరించిన జిల్లా మంత్రి హరీశ్‌రావు, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిలకు కౌన్సిలర్ యాదగిరి, జగ్జీవన్ రామ్ సంఘ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపా రు. బీఆర్ఎస్ నాయకులు బట్టు ఎల్లం, జగ్జీవన్ రామ్ సంఘ ఉపాధ్యక్షుడు దొమ్మాట చిన్న రాజయ్య, సంఘ సభ్యులు సారంపల్లి లింగయ్య, కట్కూరి రామచంద్రం, రాములు, ఇస్తారిగల్ల యాదగిరి, దుర్గయ్య, సంజీవులు పలువురు పాల్గొన్నారు.

మంత్రి కేటీఆర్ బహిరంగ సభను విజయవంతం చేయాలి

- ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే, కలెక్టర్



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ పట్టణంలోఈ నెల 5న చేపట్టే మంత్రి కేటీఆర్ భారీ బహిరంగ సభకు అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు ప్రతి ఒక్కరూ పాల్గొని సభను జయవంతం చేయాలని హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ కోరారు. సోమవారం హుస్నాబాద్ పట్టణంలో మంత్రి కేటీఆర్ హాజరయ్యే బహిరంగ సభ స్థలాన్ని, శంకుస్థాపన, ప్రారంభించు పలు అభివృద్ధి కార్యక్రమాలను కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్‌తో కలిసి హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ కుమార్ సందర్శించారు. రూ.2 కోట్ల 25 లక్షలతో నిర్మించిన గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్, రూ 2 కోట్లతో నిర్మించిన టీచర్ ట్రైనింగ్ సెంటర్, రూ.10 లక్షలతో నిర్మించిన బస్తీ దావఖాన, రూ.16.46 కోట్లతో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు,రూ రూ.1.20 కోటితో నిర్మించిన మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్స్, రూ 1కోటి తో నిర్మించిన ఇండోర్ స్టేడియంను ప్రారంభిస్తారు. రూ.3.50 కోట్లతో ఎల్లమ్మ చెరువు సుందరీకరుణ పనులను, రూ.2 కోట్లతో దోబీ ఘాట్, రూ.2.50 కోట్ల హుస్నాబాద్ బిటి రోడ్డు, హుస్నాబాద్ సబ్ స్టేషన్ నుంచి మహమ్మదాపూర్ వరకు పనులకు శంకుస్థాపన చేస్తారు. అనంతరం హుస్నాబాద్ డిపో గ్రౌండ్‌లో జరిగే బీఆర్ఎస్ పార్టీ బహిరంగ సభలో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న, జెడ్పీటీసీ భూక్య మంగ, ఎంపీపీ లకావత్ మానస సుభాష్, బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు వంగ వెంకట్రామిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ రాజ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన చైర్మెన్



నవతెలంగాణ-గజ్వేల్: రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి అన్నారు. సోమవారం మున్సిపల్ పరిధిలోని ఒకటవ వార్డ్, 16వ వార్డులో సోమవారం సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో మొత్తం 20 వార్డులో అండర్ డ్రైనేజ్ పనులు పూర్తయిన చోట సీసీ రోడ్డు పనులు కొనసాగుతున్నాయని ఆయన చెప్పారు. రూ.23 కోట్ల నిధులను ముఖ్యమంత్రి కేసీఆర్ మంజూరు చేసినట్లు ఆయన చెప్పారు. మంత్రి హరీశ్‌రావు కృషితో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని ఆయన తెలిపారు. సంబంధిత కాంట్రాక్టర్లు సీసీ రోడ్ పనులను నాణ్యతతో పనులు చేయాలని క్యూరింగ్ కూడా నిత్యం ఉండాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో 1వ వార్డ్ కౌన్సిలర్ బొగ్గుల చందు, బాకీ స్వామి, ఎల్లం రాములు కరీం 16వ సభ్యులు వీరేందర్, తిరుపతి, భార్గవ్, ఏయి. శ్రీధర్ రెడ్డి, కాంట్రాక్టర్లు, వార్డ్ సభ్యులు, పాల్గొన్నారు.

ఆర్ అండ్ ఆర్ కాలనీలో వర్షంతో రోడ్లు జలమయం



నవతెలంగాణ-గజ్వేల్ : రెండు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలకు గజ్వేల్ మున్సిపల్ పరిధిలో ఉన్న ఆర్ అండ్ ఆర్ కాలనీలో రోడ్లన్నీ జలమయమయ్యాయి. ముఖ్యంగా ఎర్రవల్లి కాలనీలో భాగంగా రెడ్డి కాలనీలో సిమెంటు రోడ్లు దిగువగా ఉండటంతో వర్షంతో రోడ్లు జలమయమైంది. దీంతో రాకపోకలకు కాలనీవాసులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. కాలనీ నిర్మాణ సమయంలో అధికారులు ఇష్టాసారంగా రోడ్లను ఏర్పాటు చేయడం వల్ల ప్రస్తుతం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రోడ్లను లెవలింగ్ చేయకపోవడం వల్ల ఈ సమస్య తలెత్తిదని చెప్పాలి. అకాల వర్షాలతో జనజీవనం అస్తవ్యస్తమైంది. అధికారులు వెంటనే చర్యలు తీసుకొని సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

పంటలను పరిశీలించిన అధికారులు



నవతెలంగాణ-మర్కుక్

మండలంలో ఆదివారం కురిసిన అకాల వర్షాల కారణంగా నష్టపోయిన పంట పొలాలను మండల వ్యవసాయాదికారి నాగేందర్ రెడ్డి, మర్కుక్ తహశీల్దారు భాగ్యరేఖ క్షేత్రస్థాయిలో సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మండలంలోని నర్సన్నపేట, గణేష్ పల్లి, అంగడి కిష్టపూర్, శివారు వెంకటపూర్ గ్రామాలలో నష్టం జరిగిన పంటల వివరాలను రైతులను అడిగితెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నర్సన్నపేట సర్పంచ్ మాధవి రాజిరెడ్డి, ఆర్ఐ హరీశ్ కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులు, తదితరులున్నారు.

ఘనంగా మేడే ఉత్సవాలు

- ప్రపంచ కార్మికులారా ఏకంకండి
- సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు మరాటి కృష్ణమూర్తి

















నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో సీఐటీయూ ఆధ్వర్యంలో హమాలీ, గ్రామపంచాయతీ కార్మికులు, భవన నిర్మాణ రంగ కార్మికులు సోమవారం జెండాను ఎగురవేశారు. జగదేవపూర్ మండల కేంద్రంలో సీఐటీయూ జెండాను సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు మరాటీ కృష్ణమూర్తి ఆవిష్కరించారు. భవన నిర్మాణ రంగ కార్మిక సంఘము జెండాను జిల్లా అధ్యక్షుడు భిక్షపతి ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ కార్మికులందరికీ కనీస వేతనాలు అమలు చేయాలని హమాలీ కార్మికులకు గ్రామపంచాయతీ, ఆశ, అంగన్వాడి భవన నిర్మాణ కార్మికులకు, విద్యుత్ ఉద్యోగులు ఐక్య ఉద్యమాలు నిర్వహించాలని కోరారు. కార్మికులకు సంక్షేమ పథకాలు అందించాలని కార్మికులందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల స్థలాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్మికులందరికీ ప్రమాద బీమా కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో రైస్‌మిల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు యాదగిరి, జయపూర్ హమాలీ సంఘం అధ్యక్షులు దండు ఐలయ్య, కోశాధికారి రాగుల నర్సింలు, గ్రామపంచాయతీ మండల నాయకులు బిక్షపతి, సీఐటీయూ మండల నాయకులు లోకుల నర్సింలు, ఇటిక్యాల హమాలి సంఘం అధ్యక్షులు రాసురి రామస్వామి, ఉపాధ్యక్షులు నరసింహులు నాయకులు కనకయ్య, యాదగిరి ఐలయ్య రమేష్ మల్లేశం నర్సింలు భవన నిర్మాణ కార్మికులు, నరాంరెడ్డి, నర్ర నర్సింలు, దేవుని ఆంజనేయులు, నర్రా బాలేష్, దేవుని మహేందర్, మలేశం, నర్సిములు, లోకుల సత్యనారాయణ, రెడ్డమైన బాలయ్య మలేషా, నర్రా ఆంజనేయులు, కుమారి సత్యం, బిక్షపతి, పాసుల నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కోహెడ

మండల కేంద్రంతోపాటు మండలంలోని తీగలకుంటపల్లి, కూరెళ్ళ, వింజపల్లి, చెంచల్‌చెర్వుపల్లి, పరివేద, కాచాపూర్, సముద్రాల, శ్రీరాములపల్లి, నారాయణపూర్, గొట్లమిట్ట, వెంకటేశ్వరపల్లి, మైసంపల్లి గ్రామాలతో పాటు పలు గ్రామాలలో మేడే ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జెండాను ఎగురవేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఆదర్శ హమాలీ సంఘం అధ్యక్షుడు బండారి రమేష్, సీపీఐ మండల కార్యదర్శి ముంజ గోపి, స్వశక్తి భవన నిర్మాణాల సంఘంల ఆధ్వర్యంలో జెండాను ఆయా సంఘం అధ్యక్షుల చేతుల మీదుగా జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం, శ్రమకు తగిన వేతనం ఇవ్వాలని కోరుతూ చికాగోలో జరిగిన మారణహోమంలో ఎందరో కార్మికుల అసువులు బాసారని వారి జ్ఞాపకార్థం నిర్వహించుకునే పండుగనే ఈ మేడే అని వారన్నారు. కార్మిక సంఘాలు ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లుగా విభజించి చట్టాల సవరణల పేరుతో కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాలలో హమాలీ సంఘం ఉపాధ్యాక్షుడు బండ స్వామి, కార్యదర్శి నిమ్మనగొట్టు వీరన్న, బండారి శ్రీనివాస్, కమలాకర్‌రావు, కన్వీనర్ మ్యాకల సంపత్, బండారి శ్రీనివాస్, రాజు, ప్రభాకర్, ఎల్లయ్య బిక్షపతి, ప్రసాద్, గుర్రం రాజిరెడ్డి, సీపీఐ మండల సహాయ కార్యదర్శి బోనగిరి శంకర్, జిల్లా కౌన్సిల్ సభ్యులు ననువాల ప్రతాప్‌రెడ్డి, విద్యార్థి నాయకులు చిట్యాల శేఖర్, నాయకులు బండారి లక్ష్మణ్, తాళ్లపల్లి ఎల్లయ్య, ఆనందరావు, వేల్పుల మల్లయ్య రడపు శ్రీను, కనకయ్య మహేష్, రజనీకాంత్, మధు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-బెజ్జంకి

ప్రపంచంలోని ఇతర దేశాల ప్రభుత్వాలు కార్మికుల సంక్షేమం కోసం పాటు పడుతుంటే భారత దేశంలోని ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాలరాస్తూ శ్రమ దోపిడీ చేస్తున్నాయని.. కార్మికులు ఐక్య పోరాటాలతో తమ హక్కులను పరిరక్షించుకోవాలని సీపీఐ, సీపీఐ(ఎం) నాయకులు సూచించారు. సోమవారం మండలంలోని కార్మికులు మేడే దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. మండల కేంద్రంలో సీఐటీయూ భవన నిర్మాణ సంఘం, ఏఐటీయూసీ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేసి మేడే దినోత్సవాన్ని పండుగల నిర్వహించారు. అయా కార్మిక సంఘాల కార్మికులు పాల్గొన్నారు.

స్వీట్ల పంపిణీ

మండల కేంద్రంలోని పద్మశాలి సంఘం అధ్వర్యంలో మేడే దినోత్సవ సందర్భంగా కార్మికులకు స్వీట్లు పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేయగా సర్పంచ్ ద్యావనపల్లి మంజుల దంపతులు ముఖ్య అతిథులుగా హజరై కార్మికులకు స్వీట్లు పంపిణీ చేశారు. నాయకులు అడేపు క్రిష్ణ హరీ, బచ్చు శ్రీనివాస్ తదితరులు హజరయ్యారు.

నవతెలంగాణ-దుబ్బాక

137వ మే డే సందర్భంగా దుబ్బాక పట్టణ కేంద్రంలో బస్టాండ్ ఎదుట సీఐటీయూ జెండాను సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యుడు జి.భాస్కర్ ఆవిష్కరించారు. అనంతరం సీఐటీయూ కార్యాలయం ఎదుట సీఐటీయూ టౌన్ ప్రెసిడెంట్ భాస్కర్ సీఐటీయూ జెండాను ఎగరవేశారు. వారు మాట్లాడుతూ, దుబ్బాక మున్సిపల్‌తో పాటు మండల వ్యాప్తంగా ఉన్న అసంఘటిత రంగ కార్మికులు మేడే వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. చికాగో లో మార్కెట్ కార్మికుల వీరోచిత పోరాట ఫలితమే కార్మిక హక్కులని స్పష్టం చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గత తొమ్మిదేళ్లుగా కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను పూర్తిగా నిర్వీర్యం చేస్తుందని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నూతన లేబర్ కోడ్లను వెంటనే రద్దుచేయాలని డిమాండ్ చేశారు.కార్మికులు రాజు, బాలరాజు, లక్ష్మీనారాయణ, మహేష్, శ్రీనివాస్, కిషన్, ఆంజనేయులు, నరేష్, రాములు, భాగ్యలక్ష్మి, రేన, శ్యామల, జ్యోతి, లక్ష్మి, లింగవ్వ పాల్గొన్నారు.

నవతెలంగాణ-కొండపాక

ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా మండల పరిధిలోని వెలికట్ట అంకిరెడ్డిపల్లి దుద్దెడ రవీంద్ర నగర్ కొండపాక సిరసనగండ్ల కుకునూరు పల్లి మాత్ పల్లి మంగోలు దర్గా బందారం తిమ్మారెడ్డిపల్లి మర్పడగా తదితర గ్రామాలలో 137 వ ప్రపంచ కార్మిక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. వెలికట్ట గ్రామంలో జెండా ఎగరేస్తున్న సందర్భంగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శి అమ్ముల బాల్ నర్సయ్య మాట్లాడారు. ఈ జెండా కార్యక్రమాలలో పార్టీ మండల కమిటీ సభ్యులు రవీంద్ర చారి కొమురవెల్లి కనకయ్య మూడోజు కనకాచారి సీఐటీయూ నాయకులు బర్మా కొమురయ్య, మీసా ఐలయ్య, గడ్డమీద ఐలయ్య, గుమ్మడిదల లింగయ్య, జగపతి నాగరాజు, నర్ర ప్రతాపరెడ్డి మర్కు పోశయ్య, పొట్టోల్లా నరహరి, జాలిగామ ప్రభాకర్, నర్సింలు, వెంకటమ్మ ఆంజనేయులు, అశోకు ఎర్రబోయిన కనకయ్య చంద్రయ్య బర్మా యాదయ్య బండి రాజు జక్కుల నర్సింహులు జాలిగామ నర్సింగరావు, తలారి ఐలయ్య, వివిధ రంగాల కార్మికులు కర్షకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-చిన్నకోడూరు

కార్మిక ఐక్యత, బానిసత్వం నుంచి విముక్తి చేయడానికి ప్రపంచ కార్మిక ఉద్యమంలో పాల్గొని నేటికీ 137 సంవత్సరాలు గడిచినా ప్రభుత్వాలు మళ్లీ పెత్తందారు వ్యవస్థలోకి కార్మికులను నెట్టేసే విధంగా కార్మిక చట్టాలను చేస్తూ పాలకవర్గాలు ప్రయత్నాలు చేస్తున్నాయని సీఐటీయూ చిన్నకోడూరు మండల కార్యదర్శి చెల్లారపు తిరుపతిరెడ్డి అన్నారు. మేడే సందర్భంగా చిన్నకోడూరు మండల కేంద్రంలో సీఐటీయూ జెండాను ఆవిష్కరించారు. కార్మికులు ఏకమై ప్రభుత్వాల కుట్రలను తిప్పికొట్టే సమయం ఆసన్నమైందన్నారు. బాల్ రెడ్డి, నల్లాల రాములు, యాదగిరి, పోచయ్య, ఎల్లయ్య, వెంకటరమణ, మల్లవ్వ మల్లేశం రాజు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నంగునూరు

137వ మేడే పురస్కరించుకుని నంగునూరు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో సోమవారం ఘనంగా మేడే వేడుకలు నిర్వహించారు. హమాలీ, గ్రామ పంచాయతీ కార్మికులు సీఐటీయూ జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల నాయకులు అనరాజు ఎల్లయ్య, దేవులపల్లి రాజమౌళి మాట్లాడుతూ సంఘటితంగా పోరాడితే సాధ్యం కానిది ఏమి లేదన్నారు. ఆయా గ్రామాల్లో భవన నిర్మాణ కార్మికులు వారి జెండాలు ఎగురవేశారు. మేడేను పురస్కరించుకుని స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నంగునూరు మండల కేంద్రంలో కార్మికులు దేవులపల్లి మల్లయ్య, బడె రాజయ్య, సొప్పరి సాయిలు, ఎల్లదాసు, తిరుపతి, చంద్రయ్య, శ్రీనివాస్, రాములు, అంజనేయులు, వెంకట్ నర్సు, బాల్ నర్సవ్వ, అశోక్, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

కార్మికుల హక్కులను కావలరాస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాల వల్ల కార్మికులు శ్రమదోపిడికి గురవుతున్నారని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేశ్ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం 137వ మేడే వేడుకలను హుస్నాబాద్ పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లేశ్ మాట్లాడుతూ ప్రభుత్వాల వైఫల్యాల మూలంగా కార్మికులకు కనీస వేతనం, శ్రమకు తగ్గ ఫలితం అందడం లేదన్నారు. శ్రమకు తగ్గ ఫలితం కోసం కార్మికులంతా ఏకం కావాలని గడిపె మల్లేశ్ కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు అయిలేని సంజివరెడ్డి, ఏగ్గొజు సుదర్శన్ చారి, భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు గూడ పద్మ, నేలవేని స్వప్న, జిల్లా ఉపాధ్యక్షురాలు పొన్నాల స్వప్న, ఏలురి స్వాతి, కాల్వల ఎల్లయ్య, సీపీఐ మండల నాయకులు పొదిల కుమారస్వామి, తొటపెల్ల గ్రామ శాఖ కార్యదర్శి వంగొజు భాస్కరాచారి, అయిలేని మల్లారెడ్డి, పందిల్ల గ్రామ శాఖ కార్యదర్శి పుదరి రఘుపతి, సహాయ కార్యదర్శి ఇంద్రాల మల్లయ్య, నాగారం గ్రామ శాఖ కార్యదర్శి ఇజ్జగిరి కిష్టయ్య, గాంధీనగర్ గ్రామ శాఖ కార్యదర్శి పొదిల కనుకస్వామి, శివరాత్రి మల్లయ్య, ఎండి అక్బర్, ఎర్రవెల్లి తిరుపతి, మహిళా సమాఖ్య నాయకురాల్లు పెద్ది నిర్మల, ఇరుగు సంధ్య, కోనేటి బుజ్జిక్క, అరుణ, తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల రక్తమే ఎర్రజెండా

- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి తునికి మహేష్



నవతెలంగాణ-సిద్దిపేటరూరల్

వెట్టి చాకిరికి వ్యతిరేకంగా ఎనమిది గంటల పనిదినం కోసం పోరాడే సమయంలో కార్మికులపై పోలీసు జరిపిన కాల్పుల్లో మరణించిన కార్మికుల రక్తంలో తడిసిన బట్టలే ఎర్రజెండాలు అని అన్నారు. ప్రపంచ కార్మిక దినోత్సవం 137వ మేడే సందర్భంగా నారాయణరావుపేట మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ, హమలీ, భవన నిర్మాణ కార్మికల సంఘాల ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తునికి మహేష్ మాట్లాడుతూ1886 సంవత్సరంలో 18 గంటలు, 16 గంటలు కార్మికులతో వెట్టిచాకిరి చేయించుకునే వాళ్ళని, ఈ వెట్టి చాకిరికి వ్యతిరేకంగా 8 గంటల పనిదినం కోసం పోరాడి సాధించారన్నారు. ఆ సమయంలో కార్మికులపై పోలీసులు జరిపిన కాల్పుల్లో మరణించిన కార్మికుల రక్తంలో తడిసిన బట్టలే ఎర్రజెండాలుగా ఎగురవేశారు. 1890 నుంచి నేటి వరకు ప్రపంచవ్యాప్తంగా మేడే నిర్వహించుకుంటున్నారని తెలిపారు.1823లో మద్రాసు పట్టణంలో కార్మిక నాయకుడు సింగర్ వేలు మొట్టమొదటిసారిగా మేడేను నిర్వహించారని 1823 నుంచి నేటి వరకు 100 సంవత్సరాలు పూర్తయిందని ఆ అమరవీరులు పోరాడి సాధించిన ఎనిమిది గంటల పనిదినం నేడు భారతదేశంలో ప్రమాదానికి గురవుతుందని బీజేపీ కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లు తెచ్చిందన్నారు. అవి సంఘం పెట్టుకునే హక్కు, సమ్మె చేసే హక్కు పోరాడే హక్కు భేరసారాలు, పోరాడే హక్కు అనేక సంక్షేమ పథకాలు అన్ని రద్దు చేస్తూ కార్పొరేట్లకు, ధనవంతులకు అనుకూలంగా చట్టాలు తెచ్చిందన్నారు. దీనికి వ్యతిరేకంగా కార్మికవర్గం పెద్ద ఎత్తున సమరశీలమైన ఉద్యమాలకు సిద్ధం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల నాయకులు పోచంపల్లి భిక్షపతి, మహంకాళి నర్సింలు, బాలు గ్రామ పంచాయతీ, హమలీ, భవన్ నిర్మాణ సంఘాల నాయకులు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్ పామ్ సాగు రైతులకు అవగాహన



నవతెలంగాణ-మర్కుక్

మర్కుక్ మండలంలోని అయిల్ పామ్ సాగు చేస్తున్న రైతులకు రైతు వేదికలో శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్దిపేట జిల్లా ఆయిల్ ఫెడ్ అధికారి శంకర్ మాట్లాడుతూ సంప్రదాయం నూనె గింజల కన్నా ఆయిల్ పామ్ పంట నూనె దిగుబడి 4 నుంచి 5 రేట్లు అధికంగా ఉంటుందన్నారు. మొక్కలు నాటిన తరువాత 4వ సంవత్సరం నుంచి కాపు మొదలై 30 సంవత్సరాల వరకు నిరంతర దిగుబడితో ఆదాయం పొందవచ్చని తెలియజేశారు. మండల వ్యవసాయ అధికారి నాగేందర్ రెడ్డి మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగులో రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న సబ్సిడీ ని రైతులు వినియోగించుకోవాలని కోరారు. ఆయిల్ పామ్ సాగుకు డ్రిప్ 90 శాతం రాయితీ, మొక్కలను రాయితీలపై ప్రభుత్వం అందజేస్తుందన్నారు. ఆయిల్ పామ్‌లో అంతర పంటలుగా వరి, చెరుకు, పండ్ల తోటలు తప్ప అన్ని పంటలు వేసుకోవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారి సౌమ్య, ఆయిల్ ఫెడ్ అధికారి విజయ్, వ్యవసాయ విస్తరణ అధికారి రజినీకాంత్, విష్ణు , రైతులు బబ్బూరి రాందాస్ గౌడ్, వెంకట్ రెడ్డి, నాగరాజు, తదితరులున్నారు.

శ్రామికుల సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం

- మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్



నవతెలంగాణ- గజ్వేల్

అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీ ద్వారా గుర్తింపు పొంది లైసెన్స్ కలిగిన 69 మంది హమాలి కార్మికులకి బట్టల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ హాజరై వారికి అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక, కర్షకలోకానికి మేడే శుభాకాంక్షలు తెలిపారు. మేడే స్పూర్తితో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నదని చెప్పారు. ఉత్పత్తి, సేవా రంగాలను బలోపేతం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన పారిశ్రామిక విధానం ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలను అందుకుంటూ విజయవంతంగా అమలవుతున్నదని స్పష్టం చేశారు. వినూత్న పారిశ్రామిక విధానాల ద్వారా తెలంగాణలో సంపద సృష్టి జరుగుతున్నదన్నారు. తద్వారా, రాష్టాభివృద్ధి, దేశాభివృద్ధికి దోహదపడుతుందన్నారు.నిరుద్యోగులు, కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల ద్వారా లక్షలాది మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి లభిస్తున్నదని విషయాన్ని వారు గుర్తు చేశారు. ఎందరో మహానుభావులు నెత్తిరోడి సాధించుకున్న హక్కుల ఫలితమే మనం మేడే గా జరుపుకుంటున్నామన్నారు. ఈ రోజు తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి కేసీఆర్ గారు కార్మికుల సంక్షేమనికి అధిక ప్రాధాన్యతను ఇస్తూ వారి శ్రమను గుర్తించి వేతనాలు పెంచిన విషయాన్నీ వారు తెలిపారు. కార్మికులంతా సంఘటితంగా ఉండి శ్రమశక్తిని ఎలుగెత్తి చాటాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ సెక్రెటరీ జాన్వెస్లీ, సూపర్వైజర్ మహిపాల్, డైరెక్టర్లు, భాస్కర్ రెడ్డి, మతిన్, ప్రవీణ్, బీఆర్ఎస్ నాయకులు సాయిరెడ్డి, రమేష్ గౌడ్, మార్కెట్ సిబ్బంది, హమాలీ పాల్గొన్నారు.

శ్రమ శక్తికి గుర్తింపు ఏది?

- బీఎన్ఆర్ కె ఎస్ రాష్ట్ర అధ్యక్షులు
- దరిపల్లి చంద్రం



నవతెలంగాణ-సిద్దిపేట

భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికుల శ్రమ శక్తికి ప్రభుత్వం నుంచి గుర్తింపు ఎక్కడ ఉందని బీఎస్ ఆర్ కే ఎస్ రాష్ట్ర అధ్యక్షులు దరిపల్లి చంద్రం అన్నారు. మేడే సందర్భంగా పట్టణంలో అమరవీరుల స్థూపం నుంచి భారీ ర్యాలీ నిర్వహించారు. 14 రంగాల అధ్యక్ష, కార్యదర్శులు, పట్టణ సంఘం అధ్యక్ష, కార్యదర్శుల ఆధ్వర్యంలో కొండ భూదేవి గార్డెన్‌లో నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ 1996 చట్టంలో ఉన్న అంశాలను అన్నింటిని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు అమలు చేయాలని, 60 సంవత్సరాల వరకు ఉన్న గుర్తింపు కార్డును కార్మికుడు బ్రతికి ఉన్నంతవరకు తొలగించకూడదని, కార్మికుడు మరణించిన తర్వాతనే కార్డును రద్దు చేయాలని కోరారు. ప్రతి జిల్లా కేంద్రంలో ఈఎస్ఐ ఆసుపత్రిని ఏర్పాటు చేసి నాణ్యమైన వైద్యాన్ని అందించాలని కోరారు. కేజీ నుంచి పీజీ వరకు భవన నిర్మాణ రంగాల కార్మికుల పిల్లలకు ఉచితంగా విద్యను అందించాలని డిమాండ్ చేశారు. ప్రతి జిల్లా కేంద్రంలో భవన నిర్మాణ రంగాల కార్మికుల కొరకు రెండు ఎకరాల భూమిని కేటాయించి, భవన నిర్మాణానికి ప్రభుత్వం నిధులను మంజూరు చేయాలని కోరారు. జిల్లా అధ్యక్షుడు శ్రీశైలం మాట్లాడుతూ భవన నిర్మాణ రంగాల కార్మికుల కోసం ఎకరం భూమిని కేటాయించి, నిధులను విడుదల చేయించిన మంత్రి హరీశ్ రావుకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ రంగాల అసోసియేషన్ అధ్యక్ష , కార్యదర్శులు అత్తరు, పరుశురాములు, గాలయ్య ,శ్రీనివాస్, సత్యం, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

రజకుల సంక్షేమమే కేసీఆర్ ధ్యేయం

నవతెలంగాణ హవెలిఘనపూర్



తెలంగాణ రాష్ట్ర రజకుల సంక్షేమం అభివృద్ధి, ఆత్మగౌరవం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ఇందులో భాగంగానే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రజక నాయిబ్రాహ్మణుల అభివృద్ధి కోసం కేసీఆర్ 250 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం, వీరనారి చాకలి ఐలమ్మ జయంతిని అధికారికంగా నిర్వహించడం, ఆమె జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాల్లో పొందుపరిచిన ఘనత కేసీఆర్‌దే అని మెదక్ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని సర్దన గ్రామంలో తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి, రాష్ట్ర రజక ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు వర్సపల్లి నర్సింహులు, జిల్లా రజక సంఘం అధ్యక్షుడు సంగుస్వామి, జిల్లా రజక సంఘం కార్యదర్శి చాకలి బాలరాజు,యూత్ కార్యదర్శి చాకలి అశోక్, మండల అధ్యక్షులు బ్యాతోల్ సిద్దయ్య, గ్రామ అధ్యక్షుడు సిద్దిరాంలు,గోపాల్ శ్రీనివాస్ పాటు మండల రజక సంఘం నాయకులు మహిళలు యువకులు పాల్గొన్నారు.

రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

నవ తెలంగాణ చిలిపిచేడ్



రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, రైతులు ఆరుకాలం కష్టపడి పండించిన పంట ను కొనుగోలు కేంద్రాలలో గిట్టుబాటు ధరకు విక్రయించాలని నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని జగ్గంపేట , అజమర్రి, బండ పోతుగల్ ,ఫైజాబాద్, సోమక్కపేట్, చిలిపిచేడ్ ,చండూర్, చిట్కుల్, గౌతాపూర్, రాందాస్ గూడలో గంగారం,శిలంపల్లి, సంలా తండా, గన్య తండా, బద్ర్య తండా అంతారంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. తహసిల్దార్ ముషాదిక్ ,ఆర్ ఐ నాగరాజు, సొసైటీ సీఈఓ పోచయ్య, మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు అశోక్ రెడ్డి, ఎంపీపీ వినోద ,సర్పంచుల ఫోరం అధ్యక్షురాలు లక్ష్మీ దుర్గ రెడ్డి, సొసైటీ ఇన్చార్జి చైర్మన్ రామచంద్ర రెడ్డి ,డైరెక్టర్ గంగాధర్ ,సొసైటీ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు

కౌలు రైతులకు నష్ట పరిహారం చెల్లించాలి

నవతెలంగాణ జగదేవపూర్



ఆకాల వర్షాలతో పంటలకు నష్టం జరిగిందని, కౌలు రైతులకు నష్ట పరిహారం అందించాలని మట్టి మనిషి(మల్లయ్య) పౌండేషన్ చైర్మన్ పరశురామ్ అన్నారు. ఆదివారం కురిసిన వడగండ్లకు జగదేవపూర్ మండలం పలు గ్రామాల్లో పంటలకు తీవ్ర నష్టం జరిగింది. సోమవారం తిమ్మాపూర్, రాయవరం గ్రామాల్లో రైతులతో కలిసి వరి, కూరగాయల పంటలను పరిశీలించారు. కౌలు రైతులు తమ గోడుకు విన్నవించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆకాల వర్షాలతో పంటలకు తీవ్ర పంట నష్టం జరిగిందని, అన్నదాతల ఆశలు అడుగంటాయని ఆవేదన వ్యక్తం చేశారు. చేతికందే సమయంలో రాళ్ల వర్షం రావడం వల్ల వరి పంటకు గింజ లేకుండా నెలపాలు అయ్యాయని తెలిపారు. పట్టా రైతులకు పంట నష్ట పరిహారం అందిస్తామని ప్రభుత్వం ప్రకటన చేయడం జరిగిందని తెలిపారు. ఎకరానికి పది వేలు కౌలు చెల్లించి పంట పంటలు పండించే కౌలు రైతుల కష్టాలు వర్ణతీతమన్నారు. ఆటు కౌలు, ఇటు పంటకు పెట్టిన పెట్టుబడి రాక ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పంట నష్టం కౌలు రైతులకు కూడా అందించాలని, ఎకరానికి ఇరవై వేల పంట నష్టం అందించాలని డిమాండ్ చేశారు.

తండ్రి మందలించాడని బాలిక ఆత్మహత్య

నవతెలంగాణ నర్సాపూర్



తండ్రి మందలించాడని ఓ బాలిక ఆత్మహత్య చేసుకున్న సంఘటన నర్సాపూర్ పట్టణంలోని సునీతారెడ్డి కాలనీలో సోమవారం ఉదయం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణంలోని సునీతారెడ్డి కాలనీకి చెందిన మొహమ్మద్ షాబుద్దీన్ కూతురు జుబేరియా అంజుమ్(15) సోమవారం ఉదయం 4.30 గంటలకు నిద్రలేచి సె ల్ఫోన్‌లో గేమ్ ఆడుతోంది. గమనించిన తండ్రి షాబుద్దీన్ కూతురు జుబేరి యా అంజుమ్‌ను మందలించి సెల్ ఫోన్ లాక్కున్నాడు. దీంతో మన స్థాపానికి గురై జుబేరియా అంజుమ్ ఇంట్లో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహ త్య చేసుకుంది. జుబేరియా అంజుమ్ నర్సాపూర్‌లోని బాలికల పాఠశాల లో 9వ తరగతి చదువుతుంది. ఎస్సై శివకుమార్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-కల్హేర్



కల్హేర్ మండలం మార్డి గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం ఆత్మ చైర్మన్ రామ్ సింగ్, ఎంపీపీ గుర్రపుసుశీల అంజయ్య, జెడ్పీటీసీ నరసింహారెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ .ఎంపీపీ తనయులు జలంధర్.వార్డు మెంబర్లు. రైతులు పాల్గొన్నారు.

గొల్ల కురుమలకు రూ.11 వేల కోట్లు ఇచ్చిన ఘనత కేసీఆర్‌దే

- త్వరలోనే రెండో విడతలో 17 వేల గొర్రెల పంపిణీ

- అవగాహన సదస్సులో మంత్రి హరీశ్‌రావు

నవ తెలంగాణ సిద్దిపేట అర్బన్

దేశంలో ఎక్కడా లేని విధంగా గొల్ల కురుమల అభివృద్ధికి రూ.11 వేల కోట్ల బడ్జెట్ను విడుదల చేసిన ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ ఒక్కడే అని మంత్రి హరీశ్‌రావు అన్నారు. సోమవారం సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాల బైరి అంజయ్య గార్డెన్ లో రెండో విడత గొర్రెల పంపిణీ అవగాహన సదస్సుకు ఆయన హాజరై మాట్లాడారు. రెండవ విడతలో భాగంగా జిల్లావ్యాప్తంగా 17 వేల మంది లబ్ధిదారులకు గొర్రెల పంపిణీ త్వరలోనే చేపట్టనున్నట్లు తెలిపారు. తెలంగాణ లో తిన్న మాంసం దేశంలో ఎక్కడ తినరని అన్నారు. దేశంలో ఇతర రాష్ట్రాలతో పోలిస్తే 99 శాతం మంది తెలంగాణలో మాంసం తింటున్నారని అన్నారు.గొర్రెల స్కీం రాకముందు రోజు ఆరువందల లారీల లోడు హైదరాబాద్ గోర్లు వచ్చేవని ఇప్పుడు మనమే ఇతరులకు



పంపే స్థాయికి వచ్చామని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గొల్ల కురుమల అభివృద్ధికి మన ముఖ్యమంత్రి చేస్తున్న కృషి గొల్ల కురుమలు ముఖ్యమంత్రులుగా ఉన్న రాష్ట్రాలలో కూడా జరగడం లేదని అన్నారు. కెసిఆర్ హయాంలో తెలంగాణ ఎంతో అభివృద్ధి చెందిందని తమిళనాడులో ఉన్న రజినీకాంత్ కు తెలంగాణ అభివృద్ధి గురించి తెలిసింది కానీ తెలంగాణలో ఉన్న కాంగ్రెస్, బిజెపి గజినీలకు మాత్రం తెలియడం లేదని ఎద్దేవా చేశారు. బీజేపీ గల్లీలో బిఆర్ఎస్ ను తిడుతున్నారని ఢిల్లీలో పొగుడుతూ అవార్డులు ఇస్తున్నారన్నారు. దేశంలో మూడు శాతం జనాభా ఉన్న మనకు 38% అవార్డులు వచ్చాయన్నారు. గతంలో పాలమూరు నుండి గొల్ల కురుమలు జీవాలను కొట్టుకుంటూ అనేక జిల్లాలు తిరిగేవారని ప్రస్తుతం ఆ పరిస్థితి లేదని మహబూబ్ నగర్ చుట్టూ నీళ్లతో పచ్చదనంతో ఎంతో అభివృద్ధి చెందిందని అన్నారు. మే నెలాఖరిలోగా 17వేల మంది లబ్ధిదారులతో భోజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకొని రెండో విడత గొరిల్లా పంపిన కార్యక్రమాన్ని చేపట్టుకుందామని పంపిణీ కార్యక్రమంలో ఎటువంటి అవినీతి అక్రమాలకు తావు లేకుండా పారదర్శకంగా ఉండేలా చూడాలని సూచించారు. సిద్దిపేట జిల్లాలో మొదటి దశ రెండవ దశ కలిపి 488 కోట్లు కేటాయించామన్నారు. సదస్సులో జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి ఎమ్మెల్సీ యాదవ రెడ్డి జడ్పీ చైర్మన్ రోజా శర్మ కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ అడిషనల్ కలెక్టర్ ముజామిల్ ఖాన్ గొర్రె కాపరుల ఉమ్మడి జిల్లా చైర్మన్ పోచబోయిన శ్రీహరి యాదవ్ గొల్ల కురుమ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

3న ఫుడ్ ప్రాసెసింగ్ మిషనరీ ప్రదర్శన

నవతెలంగాణ-సంగారెడ్డి

జిల్లా పరిశ్రమల కేంద్రం ఆధ్వర్యంలో ఈ నెల 3న టీఎన్జీ భవనంలో ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార ఉత్పత్తి పథకం తయారీ సంస్థల క్రమబద్ధీకరణ కింద ఫుడ్ ప్రాసెసింగ్ మిషనరీ ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ తెలిపారు. అసంఘటిత సూక్ష్మ ఆహార ఉత్పత్తి తయారీ రంగ నాణ్యత ప్రమాణాల అభివృద్ధి చేయడం లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార ఉత్పత్తి తయారీ సంస్థల క్రమబద్ధీకరణ పథకం నిర్వహిస్తున్నదని తెలిపారు. సూక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమలకు రుణ సదుపాయం కల్పించడం, పరిశ్రమల సామర్థ్యాభివృద్ధికి, అందుకు సాంకేతిక తోడ్పాటును అందించడం, ఆహార శుద్ధి రంగాన్ని సంస్థాగతంగా బలోపేతం చేయడం, ఉత్పత్తుల మార్కెటింగ్ మరియు బ్రాండింగ్ నకు తోడ్పాటు అందించడం, సూక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమలకు మౌలిక సదుపాయాల కల్పన ఈ పథక ముఖ్య ఉద్దేశమని తెలిపారు.సంగారెడ్డి లోని అంబేద్కర్ స్టేడియం ఎదురుగా గల టీఎన్జీవో భవనంలో ఈ నెల 3న వివిధ పథకాల కింద కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల స్థాపన కోసం అందిస్తున్న తోడ్పాటు గురించి ఔత్సాహికులకు వివిధ శాఖల అధికారులు అవగాహన కల్పిస్తారని తెలిపారు. అదేవిధంగా బ్యాంకుల నుండి సబ్సిడీతో కూడిన రుణ సదుపాయం పొందడానికి విధి, విధానాల గురించి తెలియజేస్తారని పేర్కొన్నారు. సూక్ష్మ పరిశ్రమల స్థాపన కోసం ఉపయుక్తమైన అధునాతన యంత్ర పరికరాల గురించి ఈ ప్రదర్శనలో ప్రయోగాత్మకంగా వివరిస్తారని తెలిపారు.వ్యవసాయ ఆధారిత యూనిట్ల నెలకొల్పనకు అర్హులైన వారికి ప్రభుత్వం 35 శాతం సబ్సిడీతో కూడిన బ్యాంకు రుణాన్ని మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఇట్టి సూక్ష్మ ఆహార ఉత్పత్తి తయారీ మిషనరీ ప్రదర్శనను స్వయం సహాయక సంఘాల మహిళలు, ఎఫ్ పి ఓ లు, కో-ఆపరేటివ్ సొసైటీలు, వ్యక్తిగత ఆసక్తి కలిగిన వారు, ఇప్పటికే ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ స్థాపించుకున్న వారు,నిరుద్యోగ యువత, ఫుడ్ ప్రాసెసింగ్ పై ఆసక్తి కలిగి ఉన్నవారు, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

ఆగస్టు వరకు ఆసుపత్రి నిర్మాణం పూర్తి

నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను ఆగస్టు వరకు పూర్తి చేస్తామని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి తెలిపారు. సోమవారం ఆసుపత్రి నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. అనంతరం ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి మాట్లాడుతూ పది కోట్ల రూపాయలతో ప్రభుత్వ ఆసుపత్రి నిర్మిస్తున్నామని, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు ప్రత్యేక చొరవతో ఆసుపత్రి నిర్మాణాన్ని ఆగస్టు నెలలో పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని అన్నారు. ఈ సందర్భంగా కాంట్రాక్టర్ కు పలు సూచనలు చేశారు. ఇంటి పన్నులు తగ్గించిన మంత్రి కేటీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. సీఎం కేసీఆర్ ప్రత్యేక చొరవతో జాతీయ రహదారి 365బి నిర్మాణ పనులు జనగామ పట్టణం నుండి దుద్దెడ క్రాసింగ్ వరకు 380 కోట్లతో చేపడుతున్నట్లు ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి తెలిపారు. ˊట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న దుర్గమ్మ దేవాలయ నిర్మాణ పనులను మున్సిపల్ చైర్ పర్సన్, కౌన్సిలర్లతో కలిసి పరిశీలించారు. బిటి రోడ్డు నుండి దేవాలయం వరకు సీసీ రోడ్డు, నిర్మాణం చేపట్టనున్నట్లు తెలపారు. మున్సిపాలిటీ పరిధిలోని ఐదవ వార్డులో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వాసుపత్రి, బీడీ కాలని ప్రజలకు ఉపయోగపడేలా బిటి రోడ్డు నిర్మాణం చేపట్టాలని, అదే విధంగా పట్టణానికి వెళ్లి రేషన్ తెచ్చుకోవడం కాలని ప్రజలకు ఇబ్బందిగా ఉందని కాలని ప్రజల సౌకర్యార్థం బీడీ కాలని లోనే రేషన్ షాప్ మంజూరు చేయించాలని ఎమ్మెల్యే ఆ వార్డు వార్డ్ కౌన్సిలర్ ఆడెపు నరేందర్ వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ అంకుగారి స్వరూప- శ్రీధర్ రెడ్డి, వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ రెడ్డి, ఎంపీపీ కరుణాకర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పుర్మ వెంకట్ రెడ్డి, కౌన్సిలర్లు సతీష్, చంటి, యాట కనకవ్వ యాదగిరి, తహసిల్దార్ ఎస్. కె. ఆరిఫా, బీఆర్ఎస్ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థులు చదువుకున్న బడిని మరవొద్దు

నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

పూర్వ విద్యార్థులు తాము చదువుకున్న పాఠశాలను మరవద్దని, తమ వంతు పాఠశాలకు అభివృద్ధికి కృషి చేయాలని మాజీ స్పీకర్ ,ఎమ్మెల్సీ మధుసూదన చారి అన్నారు. సోమవారం హుస్నాబాద్ పెద్దబడి 75 వజ్రోత్సవాలు ముగింపు కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 75 చరిత్ర ఉన్న పాఠశాలలో నేను కూడా పూర్వ విద్యార్థిని కావడం నా అదృష్టం అన్నారు. హుస్నాబాద్ పాఠశాలలో చదువుకొని స్పీకర్ స్థాయికి ఎదగడం నా అదృష్టం అన్నారు. హుస్నాబాద్ బడిలో వజ్రోత్సవాలు నిర్వహించి రాష్ట్రంలోనే చరిత్ర సృష్టించారని కొనియాడారు. పాఠశాల అభివృద్ధికి నేను కూడా కృషి చేస్తానని అన్నారు. హుస్నాబాద్ లో పలు అభివృద్ధి పనుల కోసం రూ. 25 లక్షలు నా సొంత నిధుల నుండి కేటాయిస్తున్నని తెలిపారు. కార్యక్రమంలో హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ కుమార్, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యే లు అలిగి రెడ్డి ప్రవీణ్ రెడ్డి, చాడ వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

హార్టికల్చర్ అధికారుల జాడ ఎక్కడ కథనానికి స్పందన

నవతెలంగాణ-మద్దూరు



అకాల వడగండ్ల వర్షానికి మామిడి తోటలో మామిడికాయలు పూర్తిగా నేలమట్టం కావడంతో ఆర్టికల్చర్ అధికారుల జాడ ఎక్కడ అని నవతెలంగాణ పత్రికలో ఏప్రిల్ 28న ప్రచురితమైన కథనానికి స్పందించిన ఆర్టికల్చర్ అధికారి మమత సోమవారం మద్దూరు మండలంలోని అన్ని గ్రామాలలో మామిడి తోటలను పరిశీలించారు ఆర్టికల్చర్ అధికారులు మండలంలోని మామిడి తోటలను పరిశీలించినందుకు నవతెలంగాణ పత్రికకు మామిడి తోట రైతులు కృతజ్ఞతలు తెలిపారు

15వ రోజు జోగిపేటలో వీవోఏల సమ్మె



నవతెలంగాణ జోగిపేట

ఐకేపీ గ్రామ సంఘం సహాయకుల (వీ. ఓ. ఏ.) నిరవధికసమ్మెలో భాగంగా సోమవారం 15వ రోజు అందోలు మండల కేంద్రంలో ఆందోళన కొనసాగుతోంది. తమ న్యాయమైన కోర్కెలను ప్రభుత్వము స్పందించి వెంటనే పరిష్కరించాలని గ్రామ సంఘం సహాయకులు కోరడమైనది. మేడే కార్యక్రమములో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమములో జిల్లా నాయకులు మల్లన్న, ఆంజనేయులు, లక్ష్మా రెడ్డి, వీ ఓ ఏ లు విజయ సునిత స్వప్న లక్ష్మి సువర్ణ కవిత అనిత రేణుక మానస భాగయ్య, బాలయ్య పోచయ్య సంజీవ్ లాయక్ ఫహీం, అఫ్సర్ వీరమని, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-కల్హేర్

గ్రామీణ ప్రాంతాలలో సంపూర్ణ అంధత్వ నివారణ కోసం రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని సిర్గాపూర్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ విజయ్ కుమార్ అన్నారు. ఆయన సోమవారం సిర్గాపూర్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని బిబిపేట గ్రామంలో గత మూడు రోజులుగా కొనసాగుతున్న కంటి వెలుగు క్యాంపస్ శిబిరాన్ని తనిఖీ చేశారు. అనంతరం ఓపి రిజిస్ట్రేషన్ ట్యాబ్ వన్.ట్యాబ్ టు ఆన్లైన్ నమోదు ప్రక్రియను పరిశీలించారు. ఆన్లైన్లో పకడ్బందీగా వివరాలు నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో క్యాంపు మెడికల్ ఆఫీసర్ అరవిందు. పిహెచ్ఎన్ మేరీ నిర్మల. ఎంపిహెచ్ఎ తారా సింగ్. అర్థమట్రిస్ట్ సరిత.క్యాంపు డీఈవో ప్రవీణ్.ఏఎన్ఎంలు రామలక్ష్మి. స్వరూప. ఆశా కార్యకర్తల కనకదుర్గ సుజాత.సాయమ్మ. అంగన్వాడి కార్యకర్తలు మహేశ్వరి. విజయలక్ష్మి. తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

జాతీయ సాహిత్య పురస్కారానికి ఎంపికైన దేవులపల్లి రమేష్



నవతెలంగాణ-సంగునూరు

తెలుగు వెలుగు సాహిత్య వేదిక, ఎస్.వీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన జాతీయ సాహిత్య పురస్కారానికి నంగునూరు గ్రామానికి చెందిన దేవులపల్లి రమేష్ ఎంపికయ్యారు. తెలుగు వెలుగు సాహిత్య వేదిక, ఎస్.వి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పటాన్‌చెరులో కవి సమ్మేళనం నిర్వహించారు. ఏప్రిల్ 30న పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకున్నారు. కవి దేవులపల్లి రమేష్ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో సాహిత్య పురస్కారం రావడం చాలా సంతోషకరమన్నారు. తాను రాసిన నా తెలంగాణ సంస్కృతికి కవిత గానం చేసినందుకు పురస్కారం లభించిందని పేర్కొన్నారు. తాను ఎల్లప్పుడూ తెలుగు సాహిత్యానికి సంబంధించి మన చరిత్ర, తెలుగు భాష గొప్పతనం గురించి ప్రతి ఒక్కరికి తెలియాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, వివిధ రాష్ట్రాలకు చెందిన కవులు, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి రూ. 5 వేల ఆర్థిక సహాయం



నవతెలంగాణ-సంగునూరు

నంగునూరు మండలం ఖాత గ్రామానికి చెందిన మంకీ జయవ్వ (45) అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. గతంలో ఆమె భర్త అనారోగ్యంతో చనిపోయాడు. నిరుపేద కుటుంబ పరిస్థితి గురించి రాష్ట్ర ఆయిల్ ఫామ్ ఉపాధ్యక్షుడు ఎడ్ల సోమిరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఫోన్ ద్వారా ఆర్థిక మంత్రి హరీశ్‌రావుకు తెలిపారు. మంత్రి ఆదేశాల మేరకు మృతురాలి కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చల్ల దశమంత రెడ్డి, ఉప సర్పంచ్ వాణి ప్రసాద్, బీఆర్ఎస్ అధ్యక్షుడు గణేష్, ఉపాధ్యక్షుడు సంపత్ నాయకులు యాదయ్య, భాస్కర్, రాములు, నాగార్జున, గుడ్డి శ్రీను మాజీ ఎంపీటీసీ నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

12వ వార్డులో కంటి వెలుగు ప్రారంభం



నవతెలంగాణ- సదాశివపేట

తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్ఠాత్మకమైన కంటి వెలుగు కార్యక్రమాన్ని సంగారెడ్డి నియోజకవర్గం సదాశివపేట పట్టణంలోని 12వ వార్డులో మన ప్రియతమ నాయకులు వార్డు కౌన్సిలర్ శ్రీ పులిమామిడి రాజన్న గారి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో వార్డు సభ్యులు,వైద్య సిబ్బంది,మున్సిపల్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

తహసీల్దార్ కార్యాలయం చుట్టూ రైతుల ప్రదక్షిణ



నవ తెలంగాణ- కొండాపూర్

తన సమస్యను పరిష్కరించాలని కోరుతూ సోమవారం మండల కేంద్రమైన కొండాపూర్ గ్రామానికి చెందిన రైతు తన ఎడ్లను పట్టుకుని తహసీల్దార్ కార్యాలయం చుట్టూ ప్రదక్షిణ చేసి నిరసన వ్యక్తం చేశారు. సంవత్సరాల తరబడి తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరిగి అధికారులను వేడుకుంటున్నా తన సమస్యకు పరిష్కారం లభించడం లేదని వాపోయారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తన సమస్యను పరిష్కరించాలని కోరారు.

నిజాంపేటలో గ్రంథాలయం ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలో గ్రంథాలయం లేక మండల యువకులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. మెదక్ జిల్లా నిజాంపేట మండల కేంద్రంలో గ్రంథాలయము ఏర్పాటు చేస్తామని గతంలో పాలకులు అనేక వాగ్దానాలు చేయడం జరిగిందని ప్రస్తుతము గ్రంథాలయం లేక యువకులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. మండలంలోని ప్రతి గ్రామం నుంచి జిల్లా గ్రంథాలయ సంస్థకు గ్రామంలో పన్నులు వసూలైన దాంట్లో 8% జిల్లా గ్రంథాలయ సంస్థకు పంపించడం జరుగుతుందని. మండలం నుంచి మెదక్ గ్రంథాలయ సంస్థకు ఎన్నోవేల రూపాయలు పంపించడం జరిగిందన్నారు. మరి నిజాంపేట మండల కేంద్రంలో గ్రంథాలయం ఏర్పాటు చేయకపోవడానికి గల కారణాలేమిటో తెలియడం లేదని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి మండల కేంద్రంలో ఒక గ్రంథాలయం ఏర్పాటు చేసినట్లయితే యువకులు గ్రంథాలయంలో పుస్తక పఠనం చేసిన వారు అవుతారని , ప్రభుత్వం నిర్వహించే పరీక్షలకు సన్నద్ధం అవ్వడానికి ఎంతో వీలుగా ఉంటుందనీ, గ్రంథాలయం లేకుంటే యువకులు పెడదారిన పడతారని గ్రంథాలయం లేక యువత చెడు మార్గం పడుతున్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు పాలకులు స్పందించి వెంటనే నిజాంపేట మండల కేంద్రంలో గ్రంథాలయం ఏర్పాటు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.



బక్కన్న గారి లింగం గౌడ్
కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు

ఎన్నో సంవత్సరాల నుండి ప్రభుత్వాలకు మొరపెట్టుకున్నప్పటికీ గ్రంథాలయం ఏర్పాటు చేయకపోవడం చాలా బాధాకరమన్నారు. గ్రంథాలం ఏర్పాటు చేసినట్లయితే యువకులు ప్రతిరోజు గ్రంథాలయానికి వెళ్లి కొత్త కొత్త విషయాలు చదువుకొని పరీక్షలకు సన్నద్ధం అవ్వడానికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. అధికారులు ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి నిజాంపేట మండల కేంద్రంలో గ్రంథాలయం ఏర్పాటు చేయాలని కోరుకుంటున్నాను .

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ జగదేవపూర్

జగదేవ్ పూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల పూర్వ విద్యార్థులు సోమవారం సమావేశం కన్నుల పండుగగా జరిగింది. 1989-91 విద్యాసంవత్సరంలో ఇంటర్ చదివిన విద్యార్థులు 30 సంవత్సరాల అనంతరం విద్యాసంవత్సరంలో ఇంటర్ చదివిన విద్యార్థులు 30 సంవత్సరాల అనంతరం వారు నేరేడ్ మేట్ లోని స్వాగత్ ఫంక్షన్ హాల్లో కలుసుకుని ఆప్యాయంగా ఒకరిని ఒకరు పలకరించుకున్నారు. కుటుంబ సమాచారాన్ని తెలుపుతు ఆనందాన్ని ఒకరికొకరు పంచుకున్నారు. ఇంటర్ జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు.తమకు విద్యాబుద్ధులు చెప్పిన గురువులైన గురువులమధుర జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ మరోసారి విలువైన వారి మాటలు స్వీకరిస్తు నెమరు వేసుకోవడం జరిగిందన్నారు.అంతకుముందు ఉపాధ్యాయులను సాధారంగా ఆహ్వానిస్తూ టపకాయలు పేలుస్తూ ఘనంగా ఆహ్వానించారు. ఉపాధ్యాయులను పూలమాలవేసి శాలువతో సత్కరిస్తూ మెమెంటోలు అందించి ఘనంగా గౌరవించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు బాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, పరమేశ్వర్, మహేందర్ రెడ్డి, ఆంజనేయులు, చంద్రశేఖర్, సత్యం, వెంకటస్వామి, ప్రభావతి, పద్మ, కవిత, సువర్ణ, శ్రావణ్, నాగభూషణం పాల్గొన్నారు.

పకడ్బందీ ఓటర్ జాబితా సిద్ధం చేయాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్



నవతెలంగాణ-సంగారెడ్డి : ఓటర్ జాబితాలో ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా పకడ్బందీ ఓటరు జాబితాను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో ఈఆర్వోలు, ఏ ఈ ఆర్ ఓ లతో తొలగించిన ఓటర్ల వివరాల పున పరిశీలన, అనెక్సర్స్ సమర్పణ, పొలిటికల్ పార్టీల సమావేశాల నిర్వహణ, తదితర అంశాలపై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటరు జాబితాలో తొలగించిన ఓటర్ల వివరాలను మరో మారు పరిశీలించి సరిచూసుకొని తుది జాబితాను సిద్ధం చేయాలని సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వీరారెడ్డి, రెవిన్యూ డివిజనల్ అధికారులు, తహసీల్దార్లు, ఎన్నికల విభాగపు సూపరిటెంట్, తదితరులు పాల్గొన్నారు.

జేపీఎస్-వీవోఏల సమ్మెకు మద్దతు

నవతెలంగాణ ఝరాసంగం

గత 15 రోజులుగా తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో వీవోఏలు, 4 రోజులుగా ఎంపీడీవో కార్యాలయం ముందు జేపీఎస్లు తమ సమస్యలను పరిష్కరించాలని శాంతియుత నిరవధిక సమ్మెలు కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం సహాయ కార్యదర్శి కే చంద్రన్న, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు హనుమంత్ రావు పాటిల్ వారు చేస్తున్న సమ్మెకు మద్దతు తెలిపారు. జేపీఎస్ లను రెగ్యులరైజ్ చేయాలని, వివోఏలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

గ్రామ పంచాయతీ కార్మికులకు దుస్తుల పంపిణీ



నవతెలంగాణ మునిపల్లి

మండలంలోని మల్లికార్జున పల్లి గ్రామపంచాయతీ కార్మికులకు ఆర్టీసీ రిటైర్మెంట్ డ్రైవర్ చల్మెడ బుచ్చయ్య దుస్తుల పంపిణీ చేశారు. సోమవారం ట్రాక్టర్ డ్రైవర్ అశోక్, బేగరి నర్సింలు, వాటర్ మాన్ మల్లేశం శివయ్యలకు దుస్తులు అందజేశారు. కార్యక్రమంలో గ్రామ యువకులు వార్డు మెంబర్ రాజు బీఆర్ఎస్ కార్యకర్త మల్లేశం మరియు మనోహర్ పెద్దలోడిమల్లేశం నాల చెరువు నగేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

జోరుగా వడగండ్ల వాన



నవతెలంగాణ - నిజాంపేట

నిజాంపేట మండల కేంద్రంలో సోమవారం సాయంత్రం భారీగా రాళ్ల వాన కురిసింది . వడగండ్ల వానతో వరి పంటలు మామిడి తోటలకు చాలా నష్టం వాటిల్లుతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అకాల వర్షాలతో వడగండ్ల వానకునష్టపోయిన రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలని మండల రైతులు వేడుకుంటున్నారు.

కూలిన ఇళ్లకు రూ.50 వేలు ఇవ్వాలి



నవతెలంగాణ-నారాయణఖేడ్

భారీ వర్షంతో నష్టపోయిన రైతులకు, కూలిపోయిన ఇళ్లకు రూ.50 వేల నష్టపరిహారం ఇవ్వాలని లంబాడి హక్కుల పోరాట సమితి బృందం రాష్ట్ర ప్రెసిడెంట్ ప్రకాష్ రాథోడ్ కోరారు. సోమవార ఆయన సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సురేష్ నాయక్ జిల్లా ఉపాధ్యక్షులు సురేష్ రాథోడ్, బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు భాషా, ముదిరాజ్ వినోద్ తదితరులు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమంలో ముందుకు సాగుతున్న పులిమామిడి రాజు



నవ తెలంగాణ - సదాశివపేట

సంగారెడ్డి నియోజకవర్గం సదాశివపేట పట్టణం లోని 6వ వార్డు సిద్దాపూర్ కాలనీ లో నివసిస్తున్నటువంటి వీడియో గ్రాఫర్ నవీన్ ఆరోగ్య పరిస్థితి బాగోలేనందున హాస్పిటల్ ఖర్చుల నిమిత్తమై వారి కుటుంబ సభ్యులు మన ప్రియతమ నాయకులు పులిమామిడి రాజన్నను ఆర్థిక సహాయం కోరగా అన్న తన వంతు సహాయంగా 10, 000 రూపాయలను యువసేన సభ్యుల ద్వారా అందించడం జరిగింది.

శ్రమజీవుల ఐక్యతనే మేడే



నవతెలంగాణ-తొగుట

ప్రపంచ శ్రమజీవుల ఐక్యతనే మేడే అని తెలంగాణ స్టేట్ సిఐటియు అనుబంధ సంఘం యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు గుర్రం శ్రీనివాస్ అన్నారు.సోమవారం తుక్కాపూర్ సబ్ స్టేషన్ వద్ద జండా ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రామికుల కష్టానికి తగిన ఫలితం లభించాలంటే ప్రపంచ మేడే మహ త్తరమైన విజయం అన్నారు.కార్మికుల 12 గంటల సమయంలో నుండి 8 గంటల పనికోసం పోరాటం, శ్రమకు దగ్గ ఫలితం కల్పించాలని కోరారు. శ్రామిక ల పోరాట ఫలితం శ్రమజీవుల పోరాటమే అన్నా రు.మేడే అంటే శ్రామికుల ఐక్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్మికులు పడిగే మల్లేశం ,భూప తి రాజ్,బోగ గణేష్,దొంత రాబోయిన సంతోష్, లింగంపేట శివకోటి,మంగ, ఎల్లం తదితరులు పాల్గొన్నారు.

మహిళపై తేనెటీగల దాడి



నవతెలంగాణ-దౌల్తాబాద్

తేనెటీగల దాడిలో ఓ మహిళకు తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని ఉప్పర్ పల్లి గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం వివరాలు ఎలా ఉన్నాయి గ్రామానికి చెందిన సులోచన(42) అనే మహిళ పొలం పనులు చేస్తుండగా తేనెటీగలు మహిళపై దాడి చేశాయి. సమాచారం అందుకున్న 108 సిబ్బంది మెరుగైన చికిత్స కోసం గజ్వేల్ ఏరియా ఆసుపత్రికి తరలించారు.

దళారులను నమ్మి మోసపోవద్దు



వ్యవసాయం మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు ఇప్ప లక్ష్మి

నవ తెలంగాణ -దౌల్తాబాద్

మండల పరిధిలోని సూరంపల్లి ,ముత్యంపేట, ముబారస్ పూర్ , హైమత్ నగర్, మల్లేశం పల్లి గ్రామాలలో వడ్ల కొనుగోలు కేంద్రాలను వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు ఇప్ప లక్ష్మి ప్రారంభించారు. అనంతరం రైతులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్నదాతలు గిట్టుబాటులో కనిపిస్తూ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని వారు పేర్కొన్నారు. అన్నదాతలు దళారులను ఆశ్రమించి మోసానికి గురి కాకూడదని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు అయ్యగారి నర్సింలు, బండి రాజు, యాదగిరి, దార సత్యనారాయణ, ఇమాంబి సెర్ప్ మండల అధికారి కిషన్ తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్ ఆలయ పునర్నిర్మాణ పనులను ప్రారంభించిన సర్పంచ్.



నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ మండల పరిధిలోని చిన్నచింతకుంట గ్రామంలో శిథిలావస్థకు చేరుకున్న శ్రీ హనుమాన్ దేవాలయాన్ని పునర్నిర్మాణ పనులను సోమవారం ఆ గ్రామ సర్పంచ్ బుర్ర సురేష్ గౌడ్ ప్రారంభించారు. హనుమాన్ ఆలయం పునర్నిర్మాణ పనుల్లో భాగంగా పై కప్పు స్లాబ్ వేసే పనులను సర్పంచ్ సురేష్ గౌడ్ కొబ్బరికాయ కొట్టి ఆలయ పునర్నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బుర్ర సురేష్ గౌడ్ మాట్లాడుతూ గ్రామంలోని హనుమాన్ ఆలయం శిథిలావస్థకు చేరుకోగా గ్రామస్తుల సహకారంతో ఈ ఆలయాన్ని నూతనంగా నిర్మించుటకు గాను పునర్నిర్మాణ పనులను చేపట్టామని తెలిపారు. ఇందులో భాగంగా ఆలయ నిర్మాణం పైకప్పు స్లాబ్ పనులు ప్రారంభించినట్లు తెలిపారు. ఈ ఆలయాన్ని త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు ఈ హనుమాన్ ఆలయ నిర్మాణానికి ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన కోరారు ..ఈ కార్యక్రమంలో సర్పంచ్ బుర్ర సురేష్ గౌడ్, తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

పంట నష్టాన్ని పరిశించిన వ్యవసాయ అధికారులు



నవతెలంగాణ-జగదేవపూర్ : జగదేపూర్ మండల పరిధిలోని తిమ్మాపూర్ ,చిన్న కిస్టాపూర్, బస్వాపూర్,రాయవరం, పిటి వెంకటాపురం, ఎల్లయగూడా తదితర గ్రామాల్లో ఆదివారం రాత్రి కురిసిన వర్షానికి వడగళ్లకు నష్టపోయిన పంటలను సోమవారం ఉదయం మండల వ్యవసాయ అధికారి వసంతరవు స్థానిక సర్పంచ్ లతో కలసి నష్టపోయిన పంటలను పరిశీలించారు. సుమారు 510 ఎకరాలు వరి, మొక్కజొన్న పంటలు నష్టపోయినట్లు తెలిపారు. 450 మంది రైతులకు నష్టం జరిచినట్లు తెలిపారు. పూర్తి స్థాయి నివేదిక తయారుచేసి అన్ని వివరాలతో పై స్థాయి అధికారులకు పంపించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు గ్రామస్థాయి వ్యవసాయ అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

పండ్లు పంపిణీ

నవ తెలంగాణ-సిద్దిపేట : పట్టణంలో మార్కండేయ గుడి వీధిలో హనుమాన్ భక్తుల కోసం పాలు, పండ్లు, అల్పాహార కార్యక్రమాన్ని కల్వకుంట్ల వంశీధర్ రావు ప్రారంభించారు. 21 రోజుల పాటు ఈ కార్యక్రమం కొనసాగు నుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ స్వాములు పెద్ది అశోక్, జవన రమేష్, టిఆర్ఎస్ నాయకులు కొండ రాజ్ కుమార్ ,సురేందర్ గౌడ్, బొంబోతుల శ్రీనివాస్ గౌడ్, అశోక్ ,చిన్న ,వెంకట్ ,గిరి ,కిరణ్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి

నవ తెలంగాణ-మెదక్ రూరల్

ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణికి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదీదారుల నుంచి అదనపు కలెక్టర్లు ప్రతిమా సింగ్, రమేష్‌లతో కలిసి 13 వినతులు స్వీకరించారు. ఇందులో ధరణికి సంబంధించి 6 వినతులు రాగా, డబుల్ బెడ్ రూమ్ ఇంటికి ఒకటి, ఆసరా పింఛనలకు సంబంధించి 3, ఇతర శాఖలకు సంబంధించి 3 వినతులు వచ్చాయి. ఇటీవల కురుస్తున్న వర్షాల వల్ల పంట నష్టపోయిన పంట వివరాలపై సమీక్షిస్తూ ఏ రైతు నష్టపోకుండా గ్రామ వారీగా రైతువారీగా ఖచ్చితమైన పంట నష్టం వివరాలు సేకరించవలసినదిగా వ్యవసాయ అధికారులకు సూచించారు. పంట సమగ్ర సర్వే నివేదికలను బుధవారం సమావేశమై పరిశీలించి ప్రభుత్వానికి పంపుతామని, ఆ నివేదిక ఆధారంగా ప్రభుత్వం నేరుగా రైతు ఖాతాలో డబ్బులు జమచేందన్నారు. ఈ సమావేశంలో అధికారులు, జయరాజ్, ఖాసీం, రజాక్, కృష్ణమూర్తి, రాధాకిషన్, జెంలా నాయక్, విజయలక్ష్మి, కరుణ, బ్రహ్మాజీ, సాయిబాబా, నారాజ్, శ్రీనివాస్ గౌడ్ ఆర్డీవో సాయిరాం తదితరులు పాల్గొన్నారు.



మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని నస్కల్ గ్రామానికి చెందిన దొంతర బోయిన రాజయ్య సోమవారం సిద్దిపేట జిల్లా భూంపల్లి మండల పరిధిలోని నగరం గేటు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మెదక్ జిల్లా నిజాంపేట మండల జడ్పీటిసి పంజా విజయ్ కుమార్ రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని తన సన్నిహితుల ద్వారా మృతుని కుమారుడు శ్రీకాంత్‌క ఎఅందజేశారు. ఈ కార్యక్రమంలో దొంతర బోయిన స్వామి, నీరుటి రాజు, మెట్టు స్వామి, నాని , నీరుటి అంజయ్య , డి నాగరాజు, రాజు, మల్లయ్య , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్యమే కేసీఆర్ లక్ష్యం

నవతెలంగాణ -సిద్దిపేటరూరల్



ప్రజల ఆరోగ్యమే కేసిఆర్ లక్ష్యమని సర్పంచ్ ఆంజనేయులు అన్నారు. సోమవారం నారాయణరావుపేట మండల పరిధిలోని గుర్రాల గొంది గ్రామంలో రెండవ విడత ఉచిత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శరీర అవయవాలలో అతి ముఖ్యమైనది కన్ను కాబట్టి ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టిలోపం నివారణ అరికట్టాలని ఉద్దేశంతో రూపాయి ఖర్చు లేకుండా ఉచితంగా మన ఇంటి వద్దకే వచ్చి కంటి పరీక్షలు చేసి అవసరమైతే ఆపరేషన్లకు కూడా ఉచితంగానే చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి హరీష్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎల్లారెడ్డి, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు ,ఆశ వర్కర్లు ,ఏఎన్ఎంలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

ఏఐపివైఎస్ నూతన కార్యవర్గ సభ్యుల నియామకం..



నవతెలంగాణ-బెజ్జంకి

ఏఐపివైఎస్ మండల నూతన కార్యవర్గ సభ్యుల నియామకం చేపట్టినట్టు సోమవారం మండలాధ్యక్షుడు దీటీ బాలనర్స్ తెలిపారు. ఏఐపివైఎస్ మండల ఉపాధ్యక్షులుగా కల్లూరీ రమేశ్ యాదవ్,మంకాల స్వామి,ప్రధాన కార్యదర్శిగి రాగుల రాజు,ప్రచార కార్యదర్శిగా వెన్న అశోక్, కోశాధికారిగా పట్నం రమేశ్,కార్యదర్శులుగా బోనగం రమేశ్,మంకాల రాజు,బెజ్జంకి పోచయ్య,కార్యవర్గ సభ్యులుగా మాతంగి చంద్ర శేఖర్,బోనగిరి ఉదయ్ కిరణ్ నియామకమయ్యారు. ఏఐపివైఎస్ జిల్లాధ్యక్షుడు బోనగిరి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హజరై నూతన కార్యవర్గ సభ్యులకు నియామక పత్రాలు అందజేశారు. అంబేడ్కర్ ఆశయాల అనుగుణంగా పని చేయాలని దీటీ బాలనర్స్ సూచించారు.

నూతన యాదవ సంఘం ఎన్నిక



నవ తెలంగాణ-ములుగు

అఖిలభారత యాదవ సంఘం ములుగు మండల నూతన అధ్యక్ష కార్యదర్శులను ,జిల్లా ప్రధాన కార్యదర్శి కుంచారం రవీందర్ యాదవ్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడు. -నూనె వెంకటేష్ యాదవ్,ప్రధాన కార్యదర్శి. -సింగం రాజు యాదవ్ ఉపాధ్యక్షులు మారమైన బాబు యాదవ్ ,యువజన సంఘం: అధ్యక్షులు. -మల్లంపల్లి చంద్రం కార్యదర్శి. పెరుగు కుమార్ యాదవ్ లను ఎన్నుకున్నారు . ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బూరం గణేష్ యాదవ్, నర్సాపూర్ సర్పంచ్ మల్లేష్ యాదవ్, చిన్న తిమ్మాపూర్ సర్పంచ్ కన్నెబోయిన మహేష్ యాదవ్, లక్ష్మక్క పల్లి మల్లేష్ యాదవ్, కొట్టాల మల్లేష్ యాదవ్, బద్రి సత్తయ్య యాదవ్, గంగాధర్ పల్లి సుదర్శన్, వాగునుతి వెంకటేష్, మార్క ఐలేష్ యాదవ్,అలీ నగర్ కుమార్ యాదవ్, అచ్చాయిపల్లి రమేష్, వంటిమామిడి ఎల్లేష్ యాదవ్, నర్సాపూర్ కృష్ణ యాదవ్, బైలంపూర్ మహేష్ యాదవ్, తానేదర్ పల్లి సింగం కనకయ్య యాదవ్, కే. మహేష్ యాదవ్. నర్సంపల్లి ఐలయ్య యాదవ్, బండ మైలారం భాస్కర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

దళితులందరికీ దళిత బంధు అమలు చేయాలి

నవ తెలంగాణ - దౌల్తాబాద్



దళితుల బతుకుల్లో వెలుగులు నింపాలని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన దళిత బంధు పథకాన్ని రాష్ట్రవ్యాప్తంగా 15 లక్షల మందికి వెంటనే అమలు చేయాలని టీఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు సాయిలు డిమాండ్ చేశారు. సోమవారం దౌల్తాబాద్ ప్రెస్ క్లబ్ లో స్థానిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దళిత బంధు పథకంలో లోపాలను సవరించి అక్రమాలకు అక్రమార్కులకు తావివ్వకుండా సక్రమార్గంలో పేదలకు అందేటట్లుగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డప్పు శివరాజ్,దుర్గని నర్సింలు, బాలుగారి కృష్ణ,స్వామి,రత్నం తదితరులు పాల్గొన్నారు.

వార్డు ప్రజలకు ధన్యవాదాలు తెలిపిన కౌన్సిలర్

నవ తెలంగాణ - సిద్దిపేట

19వ వార్డులో ఏర్పాటుచేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వార్డు ప్రజలందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నట్లు 19వ వార్డు కౌన్సిలర్ గ్యాదరి రవీందర్ అన్నారు. రెండవ విడత కంటి వెలుగు ముగింపు కార్యక్రమంలో భాగంగా సిద్దిపేట మున్సిపల్ పరిధి 19 వ వార్డు అరుంధతి కళ్యాణ మండపంలో వైద్యులు, ఆశా వర్కర్ల, అంగన్వాడి టీచర్ల సమక్షంలో కౌన్సిలర్ రవీందర్ కేక్ కట్ చేశారు. అనంతరం శిబిరంలో పాల్గొన్న సిబ్బంది అందరికీ స్టిల్ టిఫిన్ బాక్సులు బహుకరించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది డాక్టర్ ఆఫ్రీన్, ప్రియాంక, వార్డ్ అధ్యక్షులు బయ్యారం ఇస్తారి, నాయకులు పుట్ల దినేష్,అడప సబ్దర్,వార్డ్ ఆఫీసర్ ఆర్ ఐ కిష్టయ్య ఏఎన్ఎం లు, ఆర్ పి లు లు, జ్యోతి,రేణుక,యాదమ్మ,వార్డ్ ప్రజలు పాల్గొన్నారు.

భగవద్గీత ఒక మతానికి సంబంధించినది కాదు

నవతెలంగాణ-దౌల్తాబాద్

మండల కేంద్రమైన దౌల్తాబాద్‌లో స్వయంభూ శంభు లింగేశ్వర స్వామి దేవాలయం ఆవరణలో నూతనంగా నిర్మించిన శ్రీ గోపాల కృష్ణ మందిరంలో ముగింపు కార్యక్రమాన్ని పురస్కరించుకొని డాక్టర్ జల్లిపల్లి బ్రహ్మం భాగవతం అంశాలలో కొన్ని ఘట్టాలను ప్రజలకు అర్థమయ్యే రీతిలో వివరించడం జరిగింది. భగవద్గీత ఒక మతానికి సంబంధించి కాదని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో గత ఐదు రోజులుగా నిర్వహిస్తున్న కార్యక్రమాలను శ్రీ సత్యనారాయణ స్వామి, మందిర అధ్యక్షుడు ఆది మల్లయ్య బాలకృష్ణ , ఇమ్మడి కిషన్, శ్రీశైలం, ఐతే వీరేశం, టైలర్ రమేష్, ఆది శివరాములు, తదితరులు పాల్గొన్నారు.

బండి సంజయ్‌వి అహంకారపు మాటలు



నవ తెలంగాణ-సిద్దిపేట

ప్రపంచ మేధావి డాక్టర్ బీ ఆర్ అంబేడ్కర్ పేరు పెట్టినందుకే బిజెపి అధ్యక్షుడు బండి సంజయ్ కి తెలంగాణ సచివాలయంపై వ్యతిరేకత చూపిస్తున్నారని, సచివాలయం కూలుస్తామంటు దురంకాహర మాటలు మాట్లాడుతున్నారని టిఆర్ఎస్ నాయకులు సాకి ఆనందం మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మాల ఉద్యోగుల సంగం అధ్యక్షులు గ్యడరి రామస్వామి, కుల సంఘం నేతలు గ్యదరీ కనక మల్లయ్య, సాకి మల్లేశం, సాకి గాంధీ, బాబయ్య, పరిపల్లి శివరజం, వార్డ్ అధ్యక్షుడు జక్కుల రాజు, యువత తదితరులు పాల్గొన్నారు.

వరికోతలను వాయిదా వేసుకోవాలి

నవ తెలంగాణ-టేక్మాల్

యాసంగి సీజన్లో అకాల వర్షాలు ఉన్నాయా అందువలన, వరి కోతలను వాయిదా వేసుకోవాలని శంకరంపేట ఏరియా రాంప్రసాద్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని అర్చనపల్లి గ్రామంలో వరి నారు మడులను పరిశీలించిన అనంతరం ఆయన రైతులను ఉద్దేశించి మాట్లాడారు. రాబోయే మూడు రోజులకు వర్షాలు కురుస్తున్నందువలన రైతులు వరి కోతలను, విరమించుకోవాలని సూచించారు. ఇదివరకే కోసిన రైతులు, డార్పిలిన్ కవర్లు కప్పి వరి రాశులను భద్రపరుచుకోవాలని సూచించారు. పంట నష్టపోయిన రైతులను అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక పంపిస్తామని చెప్పారు. రైతులు ఎవ్వరు కూడా నష్టపోకుండా ఉండడం కోసమే ముందు హెచ్చరికలు జారీ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏమో ప్రవీణ్, రైతులు మల్లేశం, శ్రీనివాస్, శంకరయ్య, అశోక్ ,రాములు ఉన్నారు